# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 53 | ఆదివారం 23-02-2025 | పేజీలు : 12 | వెల-6





## టన్నెల్‌లో ప్రాణాలు !

నాగర్‌కర్నూల్/అచ్చంపేట/దోమలపెంట/హైదరాబాద్,పల్లె వెలుగు

- కూలిన ఎస్ఎల్‌బీసీ సొరంగం
- చిక్కుకుపోయిన 8 మంది కార్మికులు, ఉద్యోగులు
- టీబీఎం తవ్వకం జరుపుతుండగా కూలిన పైకప్పు
- ప్రాణాలతో బయటపడ్డ 46 మంది సిబ్బంది
- సొరంగంలోకి 8 మీటర్ల మేర చేరిన నీళ్లు, రాళ్లు
- 124 మీటర్ల దూరం వరకు ఊడి పడిన పెచ్చులు
- నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో టన్నెల్ ఇన్‌లెట్ వైపు 14వ కిలోమీటర్ వద్ద ఘటన
- సహాయక చర్యలు ప్రారంభం..
- టన్నెల్‌లోకి ఆక్సిజన్
- చిక్కుకున్న వారిని కాపాడాలని సీఎం రేవంత్ ఆదేశం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- సంఘటనా స్థలానికి మంత్రులు ఉత్తమ్, జూపల్లి
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు



సీఎం రేవంత్‌కు ప్రధాని నరేంద్రమోదీ ఫోన్ అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా

ఆ 8 మందిని కాపాడుతాం: మంత్రి ఉత్తమ్ ఘటనపై

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి

ఎన్‌డీఆర్ఎఫ్ బలగాలను పంపాలని షాకు విజ్ఞప్తి

2లో

రాష్ట్రంలో వచ్చే నెల నుంచి

## కొత్త రేషన్ కార్డులు



నెల్లూరు జిల్లాలో మంత్రి నాదెండ్ల పర్యటన

సంగంలో రైసుమిల్లు, జెండా దిబ్బలో స్టాక్‌పాయింట్‌ను తనిఖీ చేసిన మంత్రి

క్యూఆర్ కోడ్ తో కూడిన రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడి

-మిగతా2లో

రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రేషన్ కార్డులు ఆధునిక టెక్నాలజీతో క్యూ ఆర్ కోడ్ లను కలిగి ఉంటాయని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ ఇవాళ పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా సంగం సమీపంలోని రైసుమిల్లును, జెండాదిబ్బ వద్దనున్న బహుళ ప్రయోజన సౌకర్య గోదాము (స్టాక్ పాయింట్)ను మంత్రి తనిఖీ చేశారు. రైసుమిల్లును తనిఖీ చేసి ధాన్యం సేకరణకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.



## గ్రూప్ 2 మెయిన్స్ నేడే

2లో


- పరీక్ష నిర్వహణకే ఏపీపీఎస్సీ నిర్ణయం
- 'వాయిదా' అంటూ రోజంతా హైడ్రామా
- అభ్యర్థుల ఆందోళనలపై సర్కారులో చర్చ
- సీఎం ముందు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రస్తావన
- వాయిదా వేయాలని కమిషన్‌కు ప్రభుత్వ లేఖ
- కోడ్ నేపథ్యంలో వాయిదా వేయలేమని జవాబు
- నేటి మెయిన్స్ పరీక్ష యథాతథం

2023లో జారీ చేసిన గ్రూప్–2 నోటిఫికేషన్ రోస్టర్‌లో తప్పులున్నాయని, ఈ నోటిఫికేషన్ సరైన విధానంలో లేదని అభ్యర్థులు మొదటి నుంచీ వాదిస్తూ వస్తున్నారు. జీవో 77 ప్రకారం హారిజాంటల్ రోస్టర్ అమలు చేయాలని, కానీ పోస్టులకు అందుకు విరుద్ధంగా పాత రోస్టర్ అమలు చేశారని ఆరోపిస్తున్నారు. ఆదివారం మెయిన్స్ పరీక్ష జరగాల్సిన తరుణంలో శుక్రవారం నుంచి ఆందోళనలు పెరిగాయి. విశాఖపట్నం, హైదరాబాద్ సహా పలు చోట్ల నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేశారు. ఈ విషయం ప్రభుత్వం ద ృష్టికి రావడంతో శుక్రవారం మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ దీనిపై ఆరా తీశారు. ఏం చేస్తే నిరుద్యోగులకు మేలు జరుగుతుందనే కోణంలో పలువురు ఎమ్మెల్సీలు, అధికారులతో చర్చించారు. మార్చి 11న రోస్టర్‌పై హైకోర్టులో విచారణ ఉన్నందున అప్పటి వరకూ పరీక్షలు వాయిదా వేస్తే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చారు.

### ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మద్దతు ప్రకటించిన జనసేన

- ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- పాకలపాటి రఘువర్మకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం
- ఒకే మాట మీద నిలవాలని పార్టీ శ్రేణులకు సూచన

2లో



అపోలో ఆసుపత్రిలో

## హెల్త్ చెకప్ చేయించుకున్న పవన్ కల్యాణ్...



ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అపోలో వైద్య సిబ్బంది పవన్ కు స్కానింగ్, ఇతర పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పవన్ కు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నెలాఖరున గానీ, మార్చి మొదటి వారంలో గానీ మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని పవన్ నిర?యించుకన్నారు. ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు.





## పీచేముడ్ !

ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే శాసనసభ సమావేశాలకు హాజరవుతానని ఇన్నాళ్లూ భీష్మించిన వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ ఎట్టకేలకు మెట్టు దిగారు. సోమవారం నుంచి మొదలవుతున్న 2025–26 వార్షిక బడ్జెట్ సమావేశాలకు తన ఎమ్మెల్యేలతో కలిసి ఆయన హాజరు కానున్నారు. తొలిరోజు సభలో జరిగే గవర్నర్ ప్రసంగానికి వీరంతా హాజరవ్వనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ పార్టీకి 11 సీట్లు లభించిన విషయం తెలిసిందే. దానివల్ల ప్రతిపక్ష హోదాను జగన్ కోల్పోయారు. అయినా, విపక్ష హోదా కోసం ఇన్నాళ్లుగా ఆయన వాదిస్తూనే ఉన్నారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి, అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచీ జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లడంలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో తాను వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వంపై సంధించే ప్రశ్నలకు .. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని ఇటీవల జగన్ హూంకరించారు.ఈ క్రమంలో అసెంబ్లీ నిబంధనల ప్రకారం వరుసగా అరవై రోజులు ఏ కారణం లేకుండా, సమాచారం ఇవ్వకుండా నిరవధికంగా సభకు గైర్హాజరు అయితే సభ్యుల సభ్యత్వం రద్దవుతుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామక ృష?రాజు అధికారికంగానే స్పష్టం చేశారు. శాసనసభకు హాజరుకాకపోతే .. సభ్యత్వం రద్దయితే .. ఉప ఎన్నికలను ఎదుర్కోనాల్సి వస్తుందని జగన్ భావించారోఏమోగానీ... అనూహ్యంగా వెనక్కి తగ్గారు.

-మిగతా2లో

- రేపు అసెంబ్లీకి జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు
- విపక్ష నేత హోదా ఇస్తేనే సభకు వస్తానని ఇన్నాళ్లూ భీష్మించిన మాజీ సీఎం
- సభ్యత్వం పోయే పరిస్థితి రావడంతో వెనక్కి!
- గవర్నర్ ప్రసంగానికి వెళ్లేందుకు నిర?యం
- 60 రోజులపాటు సభకు రాకపోతే సభ్యత్వం పోతుందని స్పీకర్ స్పష్టీకరణ
- దీంతో మెట్టు దిగిన వైసీపీ అధినేత
- తొలి రోజు మాత్రమే సభకు వస్తారా?
- లేక చివరి వరకూ కొనసాగుతారా?
- బెంగళూరు నుంచి నేడు తాడేపల్లికి రాక

# టన్నెల్‌లో ప్రాణాలు!

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్‌లో భారీ ప్రమాదం సంభవించింది. టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం)తో సొరంగం తవ్వుతుండగా.. పైకప్పు కూలింది. శ్రీశైలం నుంచి మన్నెవారిపల్లి వైపు నీటిని తరలించే ఇన్ లెట్ భాగం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శనివారం ఉదయం 8.30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్‌లో రాళ్లు, మట్టి పడటంతోపాటు పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో టన్నెల్‌లో పనిచేసేందుకు వెళ్లిన కార్మికులు, ఉద్యోగుల్లో 8 మంది అందులో చిక్కుకుపోయారు. 46 మంది ప్రాణాలతో బయటపడ్డారు. టన్నెల్‌లో 8 మీటర్ల మేర నీరు చేరడం, 124 మీటర్ల దూరం వరకు పెచ్చులూడి పడటంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అత్యవసరంగా మాట్లాడారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆరా తీసి.. వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సీఎం ఆదేశాలతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హెలికాప్టర్‌లో హుటాహుటిన దోమలపెంటకు చేరుకున్నారు. ఆయనతోపాటు జిల్లా మంత్రి జూపల్లి క ృషా?రావు, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఫైర్ సేఫ్టీ డీజీలు దోమలపెంటకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తక్షణ సహాయక చర్యల గురించి సమీక్ష నిర్వహించారు. చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు రెస్క్యూ టీంలను రంగంలోకి దించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బ ృందాలు కూడా ప్రమాద స్థలికి చేరుకున్నాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు అధికారులు అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారికి అవసరమైన ఆక్సిజన్‌తోపాటు ఆహారం పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ఆరా తీశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బ ృందాన్ని పంపిస్తామని సీఎంకు చెప్పారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని హామీ ఇచ్చినట్లు సీఎం కార్యాలయం తెలిపింది.

**ప్రమాదం జరిగింది ఇలా..** నల్లగొండ జిల్లాలో 4లక్షల ఎకరాలకు సాగునీరు అందిచాలన్న ఉద్దేశంతో 2005లో అప్పటి ప్రభుత్వం నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారంగా ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులకు శ్రీకారం చుట్టింది. దోమలపెంటలోని క ృషా?నది నుంచి మన్నెవారిపల్లి మీదుగా 44.50 కిలోమీటర్ల దూరం టన్నెల్ పనులు జరుగుతున్నాయి. అయితే నాలుగేళ్ల నుంచి టన్నెల్ తవ్వకం పనులు పెడింగ్‌లో ఉన్నాయి. ఈ పనులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక పనులు చేపడుతోంది. దీంతో నాలుగు రోజుల క్రితమే తిరిగి ప్రారంభమయ్యాయి. రోజూ రెండు షిప్టులుగా పనులు జరుగుతున్నాయి. మొదటి షిప్ట ఉదయం 7 నుంచి సాయంత్రం 3 గంటల వరకు, రెండో షిఫ్ట సాయంత్రం 3 నుంచి రాత్రి ఒంటి గంట వరకు నడుస్తోంది. కాగా, శనివారం ఉదయం మొదటి షిప్టులో పనిచేయడానికి మొత్తం 54 మంది టన్నెల్ లోపలికి వెళ్లారు. అయితే 14వ కిలోమీటరు వద్ద టీబీఎం త్వవకం పనులు చేపడుతుండగా నీరు, మట్టి లీకేజీ కారణంగా టన్నెల్‌లో సిగ్మెంట్ బ్లాక్ ఆకస్మికంగా విరిగిపడి ప్రమాదం సంభవించింది. దీంతో ఆకస్మికంగా నీటి వరద రావడంతో పాటు రాళ్లు, రప్పలు మట్టి పడటం ప్రారంభమైంది. కేవలం అరగంట వ్యవధిలో 8 మీటర్ల మేర నీరు చేరడంతో ఒక్కసారిగా కలకలంరేగింది. 124 మీటర్ల దూరం వరకు టన్నెల్‌లో పెచ్చులూడిపడ్డాయి. దీంతో టన్నెల్ బోర్ట్ మెషిన్ వెనుకభాగంలో ఉన్న 46 మంది బయటకు పరుగులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. టీబీఎం ముందు భాగంలో ఉన్న 8 మంది టన్నెల్‌లోనే చిక్కుకుపోయారు.

**చిక్కుకుపోయినవారు వీరే..** టన్నెల్ తవ్వకంలో టీబీఎం పనులను అమెరికాకు చెందిన రాబిన్ కంపెనీ చూస్తుండగా, సెగ్మెంట్ బ్లాకులను బిగించి.. ఊటనీటితోపాటు మట్టి కూలకుండా చేయడం జేపీ అసోసియేట్స్ చేపడుతోంది. కాగా, ప్రమాదంతో టన్నెల్‌లో జేపీ కంపెనీకి చెందిన ఇద్దరు ఉద్యోగులతోపాటు రాబిన్ కంపెనీకి చెందిన ఇద్దరు టెక్నికల్ ఉద్యోగులు, నలుగురు కార్మికులు చిక్కుకున్నారు. వీరిలో జమ్ము కశ్మీర్‌కు చెందిన సన్నీసింగ్(35), పంజాబ్‌కు చెందిన గురుప్రీత్‌సింగ్(40), ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్ కుమార్(51), శ్రీనివాస్(50), జారెండ్‌కు చెందిన సందీప్ సాహు(38), జగత్‌సెస(37), సంతోష్ సాహు(37), అంజు సాహు(25) ఉన్నారు. వీరిని కాపాడేందుకు తక్షణమే తెలంగాణ, ఏపీకి చెందిన 145 మంది ఎన్‌డీఆర్‌ఎఫ బలగాలతోపాటు ఎస్‌డీఆర్‌ఎఫ్ బలగాలతో సహాయక చర్యలు చేపట్టారు. వారికి ఆక్సిజన్‌తో పాటు ఆహారం పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో టన్నెల్ లోపలకు డ్రోన్‌కు లైట్లు అమర్చి.. పంపించే ప్రయత్నాలు చేపట్టారు.

**పట్టించుకునే నాథుడే లేదు: బాధితులు** సొరంగం పనుల్లో మట్టిలో కూరుకుపోయిన తమ స్నేహితులు, బంధువులను వెలికితీసేందుకు జేపీ కంపెనీ, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రమాదం నుంచి బయటపడ్డ వారు ఆరోపించారు. ప్రమాదం జరిగి 12 గంటలు దాటడంతో సొరంగంలో తమవారి పరిస్థితి ఏవిధంగా ఉందోనని ఆందోళన చెందుతున్నారు. బతుకుదెరువు కోసం తమ కుటుంబ సభ్యులను వదిలేసి జార?ండ్ నుంచి వచ్చామని, ప్రమాద వివరాలను బయటికి చెప్పకుండా కంపెనీ యాజమాన్యం తమను బెదిరిస్తోందని అన్నారు. అధికారులు అనుమతిస్తే తామే ప్రమాదం జరిగిన చోటికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొంటామని చెప్పారు. వీలైనంత తొందరగా తమ వారిని ప్రాణాలతో బయటకు తీసుకురావాలని కోరారు.

**ఊపిరాడకపోవచ్చు: నిపుణులు** ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్నవారికి ఆక్సిజన్ అందుతుందా? లేదా? అనేది సందేహంగా ఉంది. సముద్ర మట్టానికి 834 అడుగుల దిగువన టన్నల్ పనులు జరుగుతున్నాయి. అయితే శనివారం జరిగిన ప్రమాదంలో టన్నెల్ లోపలికి వెళ్లిన ఇంజనీర్లు, సిబ్బందికి ఆక్సిజన్ సిలిండర్లు లేవు. టన్నెల్ పైభాగం కూలిపోవడంతో వెనుక, ముందు భాగం నుంచి ఆక్సిజన్ అందే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో టన్నెల్ బోరింగ్ మెషిన్ ముందు భాగంలో చిక్కుకున్న వారికి ఊపిరి ఆడే పరిస్థితి ఉండదని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. రెస్క్యూ టీంలు కూడా సహాయక చర్యలు ప్రారంభించాలంటే కచ్చితంగా ఆక్సిజన్ సిలిండర్లతో వెళ్లాల్సిందే. డీవాటరింగ్ ప్రకియ, మట్టిదిబ్బలు తొలగించకుండా రెస్క్యూ టీం ముందుకు వెళ్లే పరిస్థితి కూడా లేదు. ఇదంతా ఎప్పటివరకు కొలిక్కివస్తుందో చెప్పలేకుండా ఉంది. ఈ నేపథ్యంలో టన్నెల్‌లో చిక్కుకున్న వారి పరిస్థితిపై వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. కాగా, శనివారం పొద్దుపోయాక రెండు వాహనాల్లో రెస్క్యూటీం సభ్యులు, నాగర్‌కర్నూలు కలెక్టర్ బదావత్ సంతోష్ టన్నెల్‌లోకి వెళ్లారు. అయితే వారు ఎంతవరకు వెళ్లగలరనేది అంచనా రాలేదు.

**నేటి నుంచి రెస్క్యూ ఆపరేషన్** ఎస్‌ఎల్‌బీసీ దురెటనలో రెస్క్యూ ఆపరేషన్ ఆదివారం ఉదయం ప్రారంభం కానుంది. శనివారం ఉదయం ఈ సంఘటన జరిగిన క్రమంలో అప్రమత్తమైన ప్రభుత్వం ఎన్‌డీఆర్‌ఎస, ఆర్మీని వెంటనే సంఘటనాస్థలానికి పంపించింది. అయితే శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉండటం వల్ల ఆ బ ృందాలు.. హైదరాబాద్ నుంచి దాదాపు 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు 3 నుంచి 4గంటల సమయం పట్టింది. ఈ నేపథ్యంలో శనివారం రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించడానికి సాధ్యపడలేదు. ఉన్నతాధికారులు సంఘటన స్థలంలోనే బస చేసి ఆదివారం ఉదయాన్నే చర్యలు చేపట్టే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**పరుగులు పెట్టి బయటపడ్డాం** "సొరంగంలోని 13.5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాం. వాటర్ లీకేజీ అవుతోందని, మట్టి రాలుతోందని బోర్ మెషిన్ దగ్గర ఉన్నవారు కొందరు గుర్తించారు. ఈ విషయాన్ని పక్కవారికి చెప్పి అప్రమత్తం చేశారు. అంతలోనే కొందరు కేకలు వేయడంతో అందరం అప్రమత్తమయ్యాం. దీంతో ఎవరికి వారు బయటివైపు కొంత దూరం పరిగెత్తాం. అక్కడి నుంచి ట్రైన్ సహాయంతో టన్నెల్‌లో నుంచి బయటపడ్డాం"

# పీఛేముడ్!

శాసనసభా సమావేశాలకు హాజరవుదామంటూ శనివారం జగన్‌కు శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ సూచించినట్టు తెలిసింది. ఇందుకు జగన్ తలూపారు. అయితే..శాసనసభా సమావేశాలకు ఎంతకాలం జగన్, ఆయన ఎమ్మెల్యేలు హాజరవుతారనేది మాత్రం స్పష్టత లేదు. శాసనసభలో గవర్నర్ ప్రసంగం తర్వాత వేరే కార్యకలాపాలు లేకుండానే సభ ఆ రోజుకు వాయిదా పడుతుంది. తిరిగి మంగళవారం సమావేశమవుతుంది. మరి... జగన్, ఎమ్మెల్యేలు తొలి రోజు మాత్రమే వస్తారా? లేక బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యేవరకు కొనసాగుతారా అనేది తెలియాల్సి ఉంది. కాగా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు తీరును శాసనసభలో నిలదీస్తామంటూ సోషల్ మీడియాలో వైసీపీ ప్రచారం చేసుకుంటోంది. కాగా.. ఆదివారం బెంగళూరు నుంచి తాడేపల్లికి జగన్ చేరుకుంటారు. ఆ వెంటనే, అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనేతలతో ఆయన సమావేశమవుతారు. ఈ సమావేశంలో అసెంబ్లీకి ఎన్ని రోజులు హాజరయ్యేదీ ఆయన స్పష్టతను ఇస్తారని వైసీపీ ముఖ్యనేతలు చెబుతున్నారు.

## రాష్ట్రంలో వచ్చే నెల నుంచి

# కొత్త రేషన్ కార్డులు

అనంతరం జెండా దిబ్బ వద్ద స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేసి స్టాకు వివరాలు, సరఫరా మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి నాదెండ్ల మనోహర్ మహిళలనుద్దేశించి మాట్లాడారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమన్నారు. మహిళలందరూ కూడా ప్రభుత్వ అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులను అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన దీపం-2 పథకం హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చారని, ఇందులో భాగంగా ఈ జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 93.42 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామని, ఈ ఏడాది 1.50 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారం మహిళలందరూ తెలుసుకోవాలని, భాగస్వామ్యం కావాలని సూచించారు. మే నెల నుంచి అన్ని సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కోసం మంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని చెప్పారు.

# గ్రూప్-2 మెయిన్స్ నేడే

అదే విషయాన్ని ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ శుక్రవారం రాత్రి ఏపీపీఎస్సీ ద ృష్టికి తీసుకొచ్చారు. అయితే ప్రభుత్వం నుంచి లేఖ కావాలని ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్ ఏఆర్ అనురాధ కోరారు. అందుకు అనుగుణంగా స్పందించిన సాధారణ పరిపాలన శాఖ(సర్వీసు అంశాలు) శుక్రవారం రాత్రి ఏపీపీఎస్సీకి వాయిదా కోరుతూ లేఖ రాసింది. "అభ్యర్థుల నుంచి అనేక వినతులు వస్తున్న నేపథ్యంలో పరీక్షలు పారదర్శకంగా, స్పష్టతతో జరుగుతాయన్న భరోసా వారికి ఇవ్వాలి. న్యాయస్థానంలో దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి ముందే పరీక్షలు నిర్వహించడం సరైన విధానం కాదు. ఈ క్రమంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను రీషెడ్యూలు చేసి, కౌంటర్ అఫిడవిట్‌లో స్పష్టత ఇచ్చేందుకు ప్రభుత్వానికి గడువు ఇవ్వాలి" అని లేఖలో కోరింది. 'అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకున్నాం. సమస్యను పరిష్కరిస్తాం' అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేయడంతో మెయిన్ వాయిదా కోరుతున్న అభ్యర్థుల్లో నమ్మకం పెరిగింది. మరోవైపు... శనివారం చంద్రబాబు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన టెలికానా రేన్స్‌లోనూ ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. గ్రూప్-2 మెయిన్స్ వాయిదాకోసం జరుగుతున్న ఆందోళనలను పార్టీ నేతలు సీఎం ద ృష్టికి తీసుకొచ్చారు. దీంతో... 'వాయిదా కోరుతూ లేఖ రాశాం! కమిషన్ దీనిపై స్పందించాలి కదా!' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అభ్యర్థుల ఆవేదనను అర్థంచేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

**175 కేంద్రాల్లో పరీక్షలు** గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు 175 కేంద్రాల్లో జరగనున్నాయి. అన్ని ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు ఎంపికైన 92,250 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఈ నోటిఫికేషన్‌లో 905 పోస్టులను భర్తీ చేస్తున్నారు. ఒక్కో పోస్టుకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు ఎంపిక చేశారు. మెయిన్స్ పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. ఆదివారం ఉదయం, మధ్యాహ్నం మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి.

**ఉదయం నుంచే హైడ్రామా** గ్రూప్-2 మెయిన్స్ అంశంపై శనివారం ఉదయం నుంచి హైడ్రామా మొదలైంది. పరీక్షలు వాయిదా వేసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీనిపై అభ్యర్థుల నుంచి ఫోన్లు రావడంతో ఏపీపీఎస్సీ స్పందించింది. 'వాయిదా వార్తలు నమ్మవద్దు. వాయిదా వేసినట్లు సర్క్యులేట్ అవుతున్న నోట్ నకిలీది' అని స్పష్టంచేసింది. దీంతో పరిస్థితి మొదటికొచ్చింది. ఆ వెంటనే కాసేపటికి శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఏపీపీఎస్సీకి రాసిన లేఖ బయటికొచ్చింది. దీంతో మళ్లీ వాయిదా ప్రచారం మొదలైంది. ప్రభుత్వమే లేఖ రాయడంతో ఇక పరీక్షలు వాయిదా పడినట్లేనని అభ్యర్థులు భావించారు. మరోవైపు ప్రభుత్వం తరఫున ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ శనివారం ఉదయం 10 గంటలకు ఏపీపీఎస్సీ కార్యాలయానికి వెళ్లారు. పరీక్షలు వాయిదా కోరుతూ ప్రభుత్వం లేఖ రాసిన సమాచారం చేరవేసేందుకు వెళ్లారు. కాగా ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్ కార్యాలయానికి రాకపోవడంతో మధ్యాహ్నం 3 గంటల వరకు వేచిచూసి వెనుదిరిగారు. ఈలోగా అభ్యర్థుల నుంచి ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్, కార్యాలయానికి ఫోన్లు పోటెత్తాయి. పరీక్ష ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు వేల సంఖ్యలో అభ్యర్థులు ఫోన్లు చేశారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి ఏపీకి వచ్చి పరీక్షలు రాయాల్సిన అభ్యర్థులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ఎట్టకేలకు సాయంత్రానికి స్పందించిన ఏపీపీఎస్సీ పరీక్ష వాయిదా వేయడం సాధ్యం కాదంటూ ప్రభుత్వానికి లేఖ రాసింది.

**కోడ్ ఉల్లంఘించలేం...** ప్రస్తుతం పట్టభద్ర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో... పరీక్ష వాయిదా 'కోడ్'ను ఉల్లంఘించినట్లు అవుతుందని సర్వీస్ కమిషన్ స్పష్టం చేసింది. "మెయిన్స్‌కు ఎంపిక కాని అభ్యర్థుల నుంచి పరీక్ష వాయిదా వేయాలని భారీగా వినతులు వచ్చాయి. ఈ నోటిఫికేషన్ రద్దు చేస్తే, భవిష్యత్తులో జారీ చేసే నోటిఫికేషన్‌లో అవకాశం లభిస్తుందనేది వారి ఆలోచన. దీని వెనుక కొన్ని కోచింగ్ సెంటర్ల పాత్ర కూడా ఉంది. రోస్టర్ పాయింట్ల గురించి నోటిఫికేషన్‌లో ఎక్కడా పేర్కొనలేదు. దీనిపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ, నోటిఫికేషన్ రద్దు కావాలని కోరుకుంటున్నారు. ఈ దశలో పరీక్షల నిర్వహణపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు కూడా చెప్పింది. అభ్యర్థులంతా పట్టభద్రులైనందున ఈ దశలో పరీక్షలు వాయిదా వేస్తే అది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుంది. ఏపీపీఎస్సీ కూడా ఈ పరిమితులకు కట్టుబడి ఉండాలి. అలాగే వాయిదా వేయడం వల్ల ఇప్పటికే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న 84,921 మంది అభ్యర్థులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ దశలో పరీక్ష వాయిదా వేయడం కష్టపడి చదివిన విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడం కిందకు రాదు' అని ఏపీపీఎస్సీ పేర్కొంది.

## సచివాలయంలో మిషన్ భగీరథ పై పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి సీతక్క సమీక్ష


### హాజరైన మిషన్ భగీరథ ఈ ఎన్ సి కృపాకర్ రెడ్డి, ఇతర అధికారులు



**ములుగు జిల్లా న్యూస్. ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** మిషన్ భగీరథ నీటి సరఫరా వివరాలను మంత్రికి నివేదించిన అధికారులు ఇప్పటి వరకు ఎక్కడా తాగునీటి సమస్య లేదని తెలిపిన అధికారులు ఏదేని గ్రామంలో సమస్యల తలెత్తిన వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్న అధికారులు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని చెప్పిన అధికారులు మంత్రి సీతక్క వేసవి లో ఎలాంటి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు చెక్ చేయాలి** విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశాలు పంప్ హౌస్ మోటర్లలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలి ఈఎన్సీ నుంచి గ్రామ స్థాయి వరకు మిషన్ భగీరథ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి ప్రతి రోజు తాగు నీటి సరఫరాపై జిల్లా అధికారులతో సమీక్ష చేపట్టి నివేదిక సమర్పించాలి ఎక్కడైన సాంకేతిక సమస్యలు తలెత్తినా తక్షణం పరిష్కరించాలి సమస్యలు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నందున, ఈ వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్ల కు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం

## పుట్టినరోజు వేడుకకు హాజరైన ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగ జ్యోతి గారు.....



**ములుగు జిల్లా న్యూస్. ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** తాడ్వాయి మండలంలోని కామారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రేగ.నరసయ్య గారి మనవడి పుట్టినరోజు వేడుకకు బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగ జ్యోతి గారు స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు.ఆమె వెంట స్థానిక మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య,రామసహాయం శ్రీనివాస్ రెడ్డి,ఇంద్ర రెడ్డి,రజినీకర్ రెడ్డి,జాజా చేంద్రం,పోగు నగేష్, నీరటి రఘు,దుర్గం నవీన్,తుమ్మల రాజేందర్,కొన్నేపెల్లి శేషగిరి రావు, సొలం రామ్, చీడం బాబురావు,రఫిక్,గోపల్ రావు

## చిమలపాటి రాదాభాయి గారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ..



**పల్లె వెలుగు ములుగు జిల్లా ఫిబ్రవరి 22** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) చిమలపాటి మహేందర్ తల్లి రాదాభాయి ఇటీవలే స్వర్గస్తులు కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివ ృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క .

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి.

**పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పని చేయాలి.**

**పదవులు కోరుకుంటే రావు, ప్రజల మన్ననలు పొందితేనే అన్ని అవకాశాలు.**

**శాయంపేటలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు**



**భూపాల్ పల్లి జిల్లా న్యూస్ . ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి యాభై వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు.

## మ ృతుని కుటుంబానికి పరామర్శ.


**మృతిని కుటుంబానికి50కేజీ ల బియ్యం అందజేసిన పార్టీ**

**ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** తాడ్వాయి మండలంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మ ృతి చెందగా వారి కుమారులైన సతీష్, వెంకన్న,వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు యాప నారాయణ ,చేల లక్ష్మి, మంకిడి లక్ష్మి, పిడబోయిన సుగుణ, నాలి కాంతారావు, ఇర్ప.విజయ, నాలి రమేష్, చింత సమ్మక్క, పాయం నర్సింగారావు, ఊరికే రమేష్, చెన్నూరి వెంకన్న, పాయం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మకు మద్దతు ప్రకటించిన జనసేన



శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పాకాలపాటి రఘువర్మకు మద్దతు ఇస్తున్నట్టు జనసేన పార్టీ హైకమాండ్ నేడు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర?యం తీసుకున్నట్టు వెల్లడించింది. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి క ృషా?-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం ఏ విధంగా జనసేన అండగా నిలుస్తుందో... ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఒకే మాట మీద నిలవాలని పవన్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇవాళ జనసేన రాజకీయ వ్యవహారాల చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో టెలికానారేన్స్ ద్వారా సమావేశమయ్యారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రదర్శించిన స్ఫూర్తినే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కనబర్చాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. ఏపీలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలకు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేశారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# కట్ చేసిన నిమ్మకాయ ప్రయోజనాలు

మంత్రాలయం ఫిబ్రవరి22 పల్లె వెలుగు (ప్రతినిధి) కట్ చేసిన నిమ్మకాయపై ఉప్పు వేసి రాత్రిపూట మంచం దగ్గర ఉంచితే ఏమవుతుంది? ప్రయోజనాలను చదివిన తర్వాత మీరు నోరు మెదపలేరు లెమన్ అండర్ బెడ్ బెనిఫిట్స్: ఈరోజు మనం నిమ్మకాయ వల్ల కొన్ని విభిన్న ప్రయోజనాలను మీకు చెప్పబోతున్నాం. ఇది మీకు తెలియకపోవచ్చు. కట్ చేసిన నిమ్మకాయపై ఉప్పు వేసి రాత్రిపూట మంచం దగ్గర ఉంచితే ఏమవుతుంది? ప్రయోజనాలను చదివిన తర్వాత మీరు నోరు మెదపలేరు. చాలా మంది బరువు తగ్గడానికి లేదా శక్తిని పొందడానికి నిమ్మకాయ నీటిని కూడా తీసుకుంటారు. అయితే, ఈరోజు మనం నిమ్మకాయ వల్ల కొన్ని విభిన్న ప్రయోజనాలను వివరించ బోతున్నాం. ఇది మీకు తెలియకపోవచ్చు. నిమ్మకాయలో పోషకాలు నిమ్మకాయల్లో విటమిన్ సి, విటమిన్ బి, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, ప్రోటీన్ మరియు కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని వివిధ సమస్యలను దూరం చేయడానికి ఇవి ఉపయోగ పడతాయి. **ఎలా ఉపయోగించాలి?** మంచం దగ్గర నిమ్మకాయ ముక్కను ఉంచడం వల్ల శరీరానికి మరియు మనస్సుకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మీరు చేయాల్సిందల్లా నిమ్మకాయ ముక్కను కట్ చేసి దానిపై కొంచెం ఉప్పు చల్లుకోండి. ఈ నిమ్మకాయ ముక్కను మంచం దగ్గర ఉంచండి. ఇది కొంచెం వింతగా అనిపించవచ్చు, కానీ అలా చేయడం వల్ల గొప్ప ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. చాలామంది నిమ్మకాయ వాసనను ఇష్టపడతారు. దీని సువాసన రిఫ్రెష్ మాత్రమే కాకుండా యాంటీ బాక్టీరియల్ కూడా. జలుబుకారణంగా మీముక్కు మూసుకుపోయి నట్లయితే, రాత్రి పడుకునేటప్పుడు మీ మంచం పక్కన కట్ చేసిన నిమ్మకాయను ఉంచండి. ఇది మీకు బాగా నిద్రపోవడానికి మరియు మీ ముక్కును క్లియర్ చేయడానికి కూడా సహాయపడుతుంది.

**ఒత్తిడి దూరమవుతుంది** నిమ్మకాయ సువాసన ఒత్తిడిని తగ్గించేదిగా పరిగణించ బడుతుంది. ఎందుకంటే ఈ వాసన ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మన ఇంద్రియాలను రిలాక్స్ చేస్తుంది. మీరు చాలా అలసిపోయినట్లు లేదా మీరు ఒత్తిడికి గురైనట్లయితే, నిమ్మకాయ ముక్క మీ సమస్యను నయం చేస్తుంది. నిమ్మకాయ సువాసన వల్ల శరీరంలో సెరోటోనిన్ హార్మోన్ పరిమాణం పెరుగుతుందని వివిధ పరిశోధనల ద్వారా రుజువైంది. ఈ సెరోటోనిన్ హార్మోన్లు మంచి నిద్రకు మేలు చేస్తాయి. కాబట్టి మీరు మంచి నిద్ర కోసం నిమ్మకాయను ఇలా ఉపయోగించవచ్చు. ఈగలు మరియు దోమలను నివారించండి. ఈగలు మరియు దోమలు నిమ్మకాయ వాసనను ఇష్టపడవు. కాబట్టి మీరు ఈగలు మరియు దోమల వల్ల ఇబ్బంది పడుతుంటే లేదా నిద్రించడానికి ఇబ్బందిగా ఉంటే, నిద్రపోయేటప్పుడు మీ దగ్గర ఒక కట్ నిమ్మకాయను ఉంచండి. దానిపై రెండు లేదా మూడు లవంగాలు గుచ్చాలి. ఇది మిమ్మల్ని ఈగలు మరియు దోమల నుండి దూరంగా



ఉంచుతుంది. ఎందుకంటే ఈగలు, దోమలు నిమ్మ, లవంగాల వాసనను ఇష్టపడవు.

**నిద్రలేమి:**– నిద్ర లేకపోవడం వివిధ తీవ్రమైన సమస్యలకు నాంది కావచ్చు. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే, ఈప్రక్రియ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీకు బాగా నిద్రపోవడానికి సహాయ పడుతుంది. ఇండోర్ గాలి నాణ్యత మెరుగు పడుతుంది ఏదైనా సమస్య వస్తే నిమ్మకాయను ఇలా వాడాల్సిన పనిలేదు. గదిలో గాలి నాణ్యత బాగా లేకుంటే, మీరు నిమ్మకాయ ముక్కను ఉపయోగించవచ్చు. నిమ్మకాయ ముక్క గదిలోని గాలిని చల్లబరుస్తుంది. ఇది గదిలో గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.

# చిలకలడోణ ఆటోను ఢీకొట్టిన భారీ ట్రక్కు

### -కస్తూరాస్కూల్ దగ్గర సుజికి స్కూటిని ఢీకొట్టింది.






మంత్రాలయం ఫిబ్రవరి22 పల్లె వెలుగు (ప్రతినిధి): మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఆదివారం ఉదయం భారీ లోడుతో మంత్రాలయంకు వస్తున్న ట్రక్కు ఆటోను ఢీకొట్టింది. ఈసంఘటనలో ఆటోబాగా దెబ్బతింది. అదే విధంగా బళ్ళారి నుంచి షాద్ నగర్ కు నెంబరు కేఏ 34%ఎ%6929 నెంబరు గల స్కూటీని ట్రక్కు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైనాయి. అందులో ఒకరి కుడిచేయి విపరీతమైన నొప్పి ఉందని బాధితుడు తెలియ జేశాడు. పోలీసులు అతనిని మంత్రాలయం శ్రీమఠం ఆసుపత్రికి పంపారు. దీనిపై స్పందించిన మంత్రాలయం పోలీసులు ప్రమాదానికి కారణమైన భారీ ట్రక్కును పోలీసుస్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

# కామవరంలో అగ్ని ప్రమాదం



మంత్రాలయం ఫిబ్రవరి22 పల్లె వెలుగు (ప్రతినిధి) మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కౌతాళం మండలం కామవరం గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన ఉలిద్ర ఆదాంకు చెందిన రెడ్డు గడ్డివాములు మంటల్లో పూర్తిగా కాలిపోయాయని బాధితుడు వాపోయాడు. మంటలను ఆర్పడానికి ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకపోయిందని బాధితుడు తీవ్ర ఆవేధన వ్యక్తం చేశాడు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



శ్రీశైలం ఫిబ్రవరి 22 పల్లె వెలుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు (22.02.2025) ఉదయం పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్ ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాణిపాకదేవస్థాన స్థానాచార్యులు ఫణికుమార శర్మ, అర్చకస్వాములు గణేశ్ గురుకుల్, వేదపండితులు అభిరామ, అన్నపూర?య్య, పర్యవేక్షకులు కె. కోదండపాణి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ



మహాశివరాత్రి పర్వదినాలలో స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అద ృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

# శ్రీశైలం మల్లన్న పెళ్లికి దేవాంగ తలపాగా సిద్ధం

### -మల్లన్నకు తలపాగా నేసేది దేవాంగ కులస్తులు పృథ్వీ వంశస్తులు



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు :మల్లన్నకు తలపాగా నేసేది దేవాంగ కులస్తులు ప ృథ్వీ వంశస్తులు్ని మూడు తరాలుగా కొనసాగుతున్న ఆచారం – శ్రీశైలం మల్లన్న పెళ్లికి బాపట్ల జిల్లా చీరాల నుంచి తలపాగా సిద్ధమైం ది. శివరాత్రి రోజున చీరాల నేతన్న నేసిన తలపాగాను చుట్టిన తర్వాతే మల్లన్న పెళ్లి తంతు మొదలవుతుం ది. మూడు తరాలుగా ఈ ఆచారం కొనసాగుతూ వస్తోంది. వివరాల్లోకి వెళితే.. మల్లన్నకు పాగా వేస్తున్న ఏటా శివరాత్రి నాడు దేవాంగ కులస్తులు ప ృథ్వీ వెంకటేశ్వర్లు శ్రీశైలం మల్లన్న కల్యాణం జరుగుతుంది. ఆయనను వరుడిగా తీర్చి దిద్దేందుకు పాగాలంకరణ చేస్తారు. శివరాత్రి నాడు లింగోదవ్ సమయంలో 10 నుంచి 12 గంటల మధ్య మల్లిఖార్జునస్వామి కల్యాణం చేసేందుకు చీరాలలో తయారు చేసిన చేనేత వస్త్రంతో పెళ్లి కుమారుడిగా అలంకరణ చేస్తారు. 150 గజాలు ఉండే ఈ వస్త్రాన్ని ఆలయ శిఖరం నుంచి నవనందులను కలుపుతూ చుడ తారు. కల్యాణం అనంతరం ఎంతో విశిష్టత కలిగిన ఈ వస్త్రాన్ని దక్కించుకొనేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు సైతం పోటీపడి కొనుగోలు చేస్తారు. మల్లన్నను పెళ్లి కుమారునిగా అలం కరించే వస్త్రాన్ని నేసే మహదాగ్యం చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ హస్తినాపురంలోని దేవాంగ కుటుంబానికి చెందిన 'ప ృథ్వీ' వంశానికి దక్కింది. ప ృథ్వీ వంశం వారు మూడు తరాలుగా ఈ ఆచారం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ప ృథ్వీ వెంకటేశ్వర్లు నలభై ఏళ్లుగా మల్లన్న వస్త్రాన్ని నేస్తూ ప్రతి శివరాత్రి రోజున శ్రీశైలం వెళ్లి మల్లన్నకు అలంకరిస్తారు.365 రోజుల పాటు నేత..పదిరోజుకు ఒక మూర (అడుగున్నర) చొప్పున 365 రోజులు ఉపవాసం, ని యమనిష్టలతో నేస్తారు. తలపాగాను తీసుకుని ప ృథ్వీ వెంకటేశ్వర్లు కు టుంబం ఊరేగింపుగా శ్రీశైలం బయల్దేరుతుంది. రోజుల పాటు అక్కడే ఉండి లింగోదవ్ కాలంలో రాత్రి 11 గంటల స మయంలో ఒంటిపై నూలుపోగు లేకుండా గరగేుడి నుంచి నవనందు లను కలుపుతూ శిఖరం చుట్టూ ఈ పాగాను చుడతారు.

# బహిరంగ మూత్రవిసర్జన జరకుండా చర్యలు చేపట్టండి.





## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 పల్లె వెలుగు

నగరంలో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా, జన సమ్మర్థం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని చిన్న బజారు వీధి, చింతకాయల వీధి, రామచంద్ర పుష్కరిణి, పల్లివీధి, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో శనివారం కార్పొరేటర్లు నరసింహాచారి, రేవతి, హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ముఖ్యంగా నగరంలో రద్దీ ఎక్కువగా ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని అన్నారు. అలాగే స్వఛ్ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రజల సహకారం అవసరం అన్నారు. నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పలు చోట్ల మరుగుదొడ్లను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.మధు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.





# రుద్రవరం మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి... ప్రిన్సిపల్ ఏస్. నాగేశ్వరరావు

రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 22 పల్లె వెలుగు స్థానిక ఆదర్శ పాఠశాలలో తరగతి లో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ప్రత్యేక ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో చదువుటకు ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. 2025 వ సంవ్సరం ఏప్రిల్ 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలని తెలిపారు. ఓసి, బీసీలకు 150 రూపాయల రుసుము, ఎస్సీ ఎస్టీలకు 75 రూపాయలు రుసుమ చెల్లించి ఆన్లైన్లో లేదా ఏదైనా నెట్ సెంటర్లో దరఖాస్తు చేసుకోవలన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత పత్రాలను సంబంధిత ఆదర్శ పాఠశాల యందు అందజేయాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే పాఠశాల ప్రిన్సిపల్ 9849215838 గారిని సంప్రదించగలరు.



# పదవ తరగతి పరీక్షలపై భయం వీడాలి

### – భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

కొత్తపల్లి:– మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులు భయం విడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్ కుమార్ మరియు సిఐటియు నాయకురాలు హరిత, హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు అన్నారు శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాసం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళన గురికాకుండా ప్రతి ఒక్కరు కూడా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాల్గొని అందరు కూడా మంచి ర్యాంకులు సాధించాలని వారు అన్నారు జీవితానికి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మొదటి మెట్టు అని వారు అన్నారు దేనికైనా భయాందోళన చెందకుండా పోటీ పరీక్షలలో ముందుండి సమాజంలో జరిగే వాటిపై పోటీపడి విజయం సాధించాలని సూచించారు అదేవిధంగా గెలుపు ఓటమి అనేది సహజం దేనికి కూడా మనం అధైర్య పడకూడదని వారు అన్నారు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ వికాస నిర్వహించడం మంచిదని వారు అభినందనలు తెలిపారు ప్రతి ఒక్కరు కూడా పదవ తరగతి పరీక్షలు రాస్తున్నటువంటి విద్యార్థులు ఈ సమయంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకొని ప్రతిదీ టైం టేబుల్ ప్రకారం చదివి ఆరోగ్యంగా ఉండి మీరు అనుకున్న గోల్ సాధించాలని మీ తల్లిదండ్రులకు మరియు మీరు చదువుతున్న స్కూల్స్ కి మంచి పేరు తీసుకురావాలని మీ భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి ప్రశాంత్ బాలాజీ అంజి జగన్ విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపకులు కలిముల్లా, ఈశ్వరయ్య ,రామలక్ష్మమ్మ, సల్మాన్ ఖాన్ వెంకటాద్రి పాల్గొన్నారు



# శాంతిరాం మెడికల్ కళాశాల ఘనంగా 14వ గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం









నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు ):శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ నంద్యాల శనివారం శాంతిరాం మెడికల్ కళాశాల నందు 14వ గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ వి ఎస్ ఆర్ ఆంజనేయులు ఫార్మర్ ప్రిన్సిపల్ అండ్ ప్రొఫెసర్ ఆఫ్ అనస్తీసియాలజీ పాల్గొని వైద్య విద్యార్థులకు వైద్య వ ృత్తిలో ఎలా రాణించాలి తెలియజేశారు.మరియు శాంతిరాం మెడికల్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతిరాముడు వైద్య వ ృత్తి గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్క వైద్యుడు మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కొనియాడారు: డాక్టర్ వి ఎస్ ఆర్ ఆంజనేయులు ,డాక్టర్ మిద్దె శాంతిరాముడు ,కళాశాల చైర్మన్,డాక్టర్ మాధవి లత కళాశాల వైస్ చైర్మన్,డాక్టర్ రవి బాబు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్,డాక్టర్ వసంత్ ఆర్ చవాన్ కళాశాల ప్రిన్సిపల్,డాక్టర్ మధుసూదన్ రెడ్డి కళాశాల మెడికల్ సూపరిండెంట్ మిద్దె రఘురాం కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ,శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ అన్ని విభాగాల హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

## డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు పూర్తి సహకారం అందిస్తాం

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు :ఆంధ్రప్రదేశ్, భారతదేశ వ్యాప్తంగా ఇమ్యూనేజేషన్, డిసిజ్ సర్వేలెన్స్ లో డబ్ల్యూ హెచ్ ఓ చేపట్టే కార్యక్రమాలు విస్తరించాలని, కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు పూర్తి సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల బొమ్మలసత్రం నంద్యాల ఎంపీ కార్యాలయంలో డబ్ల్యూ హెచ్ ఓ అధికారుల బ ృందం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ గ్రామాలకు, అడవుల్లోని చెంచు బిడ్డలకు డబ్ల్యూ హెచ్ ఓ సేవలు విస్తరించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారం మీ సేవలకు ఉంటుందని, తన సహకారం కూడా ఉంటుందని ఎంపీ శబరి హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లాలో డబ్ల్యూ హెచ్ ఓ సేవలకు తన సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డబ్ల్యూ హెచ్ ఓ ఎన్ పి ఎస్ ఎన్ డాక్టర్ సందీప్ పాటిల్, గుంటూరు డాక్టర్ భవాని, కర్నూలు డాక్టర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు








**-ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 పల్లె వెలుగు ):నంద్యాల పట్టణం నబి నగర్ నందు గల రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "చిన్నారుల మెదడుల్లో శోధించు - సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అదే విధంగా నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ గెలుపులో కీలక పాత్ర పోషించారని వారందరికీ ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. "శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకాశాలను అందించగలదని ఎన్ఎండి ఫిరోజ్ గారు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది . ఎన్ఎండి ఫిరోజ్ విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్ ఇషాక్ వలి , ఏపీపీయూఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ,నవభారత్ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ ,మొయిన్ ,వికాస్ స్కూల్ కరెస్పాండెంట్ షాహీంషా వలి, సాయివాణి స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ బాషా, నలంద స్కూల్ కరెస్పాండెంట్ ఉత్తెజ్, నేషనల్ స్కూల్ ఖాజాహుస్సేన్ , అభ్యుదయ హుస్సేన్ వలి ,రవి , ఆలా్ స్కూల్ ఇరాన్, 19 వార్డు పోన్నాపురం ఇంచార్జ్ కోడూరు జగదీష్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఊట కాల్వ సమస్య పరిష్కరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి రైతుల వినతి

**రైతులను కష్టపెడితే ఊరుకునేదిలేదు.**

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 .పల్లె వెలుగు నంద్యాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేదిలేదని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ మండలం బత్తులూరు, బ ృందావనం, విజయనగరం గ్రామాల్లోని ఊట కాల్వ శిదిలావస్థకు చేరుకోవడంతో మా గ్రామాలకు కేసి కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీరు, తాగు నీరు అందడం లేదని, ఊట కాల్వ సమస్యకు పరిష్కారం చూపించాలని ఆయా గ్రామాల రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రం ద్వారా శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో మొరపెట్టుకున్నారు.రైతుల సమస్యలు విన్న వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందించి కే సి కెనాల్ ఈ ఈ ప్రతాప్ తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ బత్తులూరు, బ ృందావనం, విజయనగరం గ్రామాల ప్రజలను ఇబ్బందిపెట్టే, నష్టం కలిగించే ఊట కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని, 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకుంటే తాను ఊట కాల్వ వద్దకు వెళ్లతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేసి కెనాల్ ఈ ఈ కి స్పష్టం చేశారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంపీ ఆదేశించారు. ఎంపీ శబరికి వినతి పత్రం అందించిన బత్తులూరు గ్రామ పెద్దలు కె. చిన్న వెంకటసుబ్బారెడ్డి, పార్థసారథిరెడ్డి, ఇరిగెల మహేశ్వరరెడ్డి, బి. నాగశేషుడు తదితరులు ఉన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 .పల్లె వెలుగు ):స్థానిక శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు శాంతిరాం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే నిస్వార్థ చర్య దీనివల్ల అవసరమైన వారికి సమయానికి రక్తాన్ని అందచేయవచ్చున్నారు. రక్తంలో ఇనుము స్థాయిని మరియు హ ృదయ సంబంధిత వ్యాధులను నియంత్రించడానికి రక్తదానము ఎంతో అవసరమని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయని తెలియజేశారు. ప్రస్తుత దినాలలో కిడ్నీ డయాలసిస్, యాక్సిడెంట్స్ మరియు ఇతరత్రా వ్యాధుల ద్వారా బాధపడుతున్న వారికి మా కళాశాల తరపున రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ సురేష్, వైద్య సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## కలెక్టరేట్లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 ..పల్లె వెలుగు ):ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగనిరతిని డిఆర్ఓ రాము నాయక్ కొనియాడారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ లో స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందరాన్నీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డి సేవా సంఘం ప్రతినిధులు రామక ృషా?రెడ్డి, మనోహర్ రెడ్డి, తిరుపం రెడ్డి, సాయిరాం రెడ్డి, శివకుమార్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. సాంప్రదాయ వ్యవసాయ



వ్యవస్థలో బ్రిటిష్ వారు చేసిన మార్పులకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి నిరసన తెలిపారన్నారు. 1806 నవంబర్ 24న కర్నూలు జిల్లాలోని రూపన గుడిలో జన్మించి స్వాతంత్ర సాధన కోసం బ్రిటిష్ పాలకులతో వ్యతిరేకంగా పోరాటం చేసి 1847 ఫిబ్రవరి 22న వీరమరణం పొందారన్నారు.

## కలిసి కట్టుగా నంద్యాల జిల్లా అభివ ృద్ధికి క ృషి చేద్దాం






**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 ...పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా అభివ ృద్ధికి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి కట్టుగా పనిచేద్దాం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.శనివారం నంద్యాల బొమ్మలసత్రం ఎంపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో ఆశ లు పెట్టుకున్నారని వారి ఆశలు వమ్ముచేయకుండా , సమస్యలు పరిష్కరించేందుకు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో ముందుకు సాగుదాం అన్నారు. ప్రతి పథకం అమలు, నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన కు 5 శాతం అమలు చేయాల్చిందేనని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీ సమావేశాలు కూడా నిర్వహించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్ ప్రణాళికతో ప్రజలకు మేలు చేసేందుకు ముందుకు నడుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బి వి సుబ్బారెడ్డి, నంద్యాల మూడవ పట్టణ బీజేపీ అధ్యక్షులు లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య**

**- విధ్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన**




వేంపల్లె: విధ్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య తెలిపారు. శనివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని క్యాంపస్ లో విధ్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా హాజరైన సిఐ ఉలసయ్య, కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్సై లక్ష్మీ లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని, వీటిక అలవాటుపడి తమ భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే దీని వల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావం, మానసిక రుగ్మతలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ప్రజలను విధ్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. పోలీసు కళా జాగ ృతి బ ృందం హెడ్ కానిస్టేబుల్ నరసరావు ఆధ్వర్యంలో దీని వల్ల కలిగే దుష్ప్రభావాలను న ృత్య, నాటక, పాటల రూపంలో ప్రదర్శనలు చేశారు. ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెలొరే వెంకటేష్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పిపి కుంట వద్ద నివాసమున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

**సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**

**పేదలకు ఇంటి పట్టాలుఇవ్వమంటే-కట్టుకున్న గూడులను కూల్చి వేస్తాం అని బెదిరించడం సరికాదు**

**రెవిన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం..**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్**

బద్వేల్ ఫిబ్రవరి 22 .పల్లె వెలుగు : గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళు,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు శనివారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యూఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ -టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామనిఆయనతెలిపారు ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, లక్షుమ్మ కె.పెంచలయ్య లక్ష్మయ్య సుప్రజ రమాదేవి ప్రభాకర్ దీక్షలో కూర్చున్న వారు ..శివ, ఓబులమ్మా బిబి సుధాకర్, షఫీ మరో 20మంది కూర్చున్నారు.



## మంత్రాలయంలోఅగ్నిప్రమాదం

**-రెండు గడ్డివాములు దగ్ధం**


మంత్రాలయం ఫిబ్రవరి 22 పల్లె వెలుగు (ప్రతినిధి) ఎండతీవ్రత నిప్పులు చెరుగుతోంది. ఉదయం 10 గంటలు దాటితే బయటకు స్థానికులు బయటకు రావడానికి భయపడు తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సున్నం రామయ్యకు చెందిన గడ్డివాములు రెండు దగ్ధమైమయ్యాయి. సుమారు రు లక్ష ఖరీదు నష్టపోయినట్లు సున్నం రామక ృష? పేర్కొన్నాడు. ఈసంఘటన సహజంగా జరిగిందా లేక ఎవ్వరైనా గిట్టనివారు చేశారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.



# అధిక సంఖ్యలో శ్రీ మద్దులేటి స్వామిని దర్శించుకున్న భక్తులు

## -స్వామి వారి ఆదాయం లక్షా 48 వేలు అన్న ఉప కమిషనర్ %ఙ% ఈవో రామాంజనేయులు

**బేతంచెర్ల ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కలదు. శ్రీ మద్దులేటీ నరసింహ స్వామి శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారు కొలువై ఉన్న ప్రముఖ వైష?వ పుణ్య క్షేత్రం శ్రీ ఘన మద్దులేటీ లక్ష్మీ నరసింహ దేవస్థానం. లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ స్వామి. ఈ శనివారం నాడు సుదూర ప్రాంతల నుండి భక్తులు తరలి వచ్చి, వేకువ జామునుండే



మద్దులేరు వాగు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గండదీపాలు, పుట్టువెంట్రుకలు, తలనీలలాల సమర్పణ మొదలగు వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. తద్వార శ్రీ స్వాములవారి సేవా టికెట్లు, లడ్డు ప్రసాదములు, రూముల బాడుగలు, మొదలగు వాటి ద్వారా ఈ శనివారం ఒక లక్ష 48 వేల 25 రూపాయలు ఆదాయం వచ్చిందని డిప్యూటి కమిషనర్ %ఙ% శ్రీ. మద్దులేటీ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలియ జేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు శ్రీ స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవ స్థానం సిబ్బంది భక్తలకు సహాయ సహకారములు అంద జేశారు.



# సమృద్ధిగా యూరియా నిల్వలు..

## అవసరం మేరకు యూరియా పంపిణీ... ఏఓ పవన్ కుమార్..



**పల్లె వెలుగు వెలుగోడు**: మండలం వెలుగోడు రైతు సేవ కేంద్రాలకు వచ్చిన యూరియా స్టాక్ ను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. మండలానికి శనివారం 250 టన్నుల యూరియా స్టాక్ రైతు సేవ కేంద్రాలకు ప్రైవేటు డీలర్లకు మరియు సొసైటీకి చేరినది, కావున రైతులకు అవసరమేరకు యూరియాను పంపిణీ చేస్తామని, ఇప్పటికే మండలంలో యూరియా మరియు ఇతర ఎరువులు సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని ఏఓ తెలిపారు. అలాగే రైతు సేవ కేంద్రం నందు ఫార్మల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏవో పరిశీలించి, భూమి కలిగిన రైతులు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని 11 అంకెల విశిష్ట ఐడిని పొంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీలు మరియు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

# 24న రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ డబ్బు జమ




**పల్లె వెలుగు ఫిబ్రవరి:22** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా ఈనెల 24న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. చ దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతులకు మొత్తం రూ.22 వేల కోట్లు జమ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 3 విడతలుగా ఒక్కో దఫా రూ.2 వేలను జమ చేస్తోంది.

# ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలో ఎస్సీల అభివృద్ధి శూన్యం

## సంఘమిత్ర చైర్మన్ సొద్దల పెంచలయ్య ఆవేదన..!



**బద్వేల్ ఫిబ్రవరి 22 పల్లె వెలుగు :** బద్వేల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం గా ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు అవుతున్నా దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పేదరికం,దారిద్ర్యం, అంటరానితనం తిష్టి వేసుకొని తాండవిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ మండలం, సి. కొత్తపల్లి సి.ఆర్. నగర్ లో 2.వ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సంఘమిత్ర సంస్థ చైర్మన్ సొద్దల పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూములు విశాలంగా ఉన్నందున కబ్జాదారులు యదేచగా కబ్జాచేస్తూ వందల ఎకరాల భూములు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. బద్వేల్ నియోజకవర్గం లో బద్వేల్ పట్టణం అభివృద్ధి అయిందంటే దానికి కారణం కమ్యూనిస్టు పార్టీ

# కడప: ఇంటర్ సిటీ ప్యాసింజర్ రైళ్లు మళ్లీ వస్తున్నాయి



**పల్లె వెలుగు ఫిబ్రవరి:22** తిరుపతి నుంచి కొండాపురం మీదుగా హుబ్లీ వెళ్లే ఇంటర్ సిటీ రైలు, హుబ్లీ నుంచి తిరుపతి, కాకినాడ వెళ్లే ఇంటర్ సిటీ మళ్లీ వస్తున్నాయి. ఈ రైళ్లు మార్చి ఒకటి నుంచి యథావిధంగా నడుస్తాయని, గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ రెండు రైళ్లు మహా కుంభమేళాకు మళ్లించారు. ఈ రైళ్లు రేణిగుంట, కోడూరు, రాజంపేట, కడప గుత్తి, గుంటకల్ తదితర స్టేషన్ల మీదుగా వెళ్తాయన్నారు.

# భూమికి జీవం వినూత్న సేంద్రియ ఎరువులు

## రైతు బడి అగ్రి షో లోఆకట్టుకున్న వినూత్న అగ్రోటెక్ ఉత్పత్తులు





**సిరివెళ్ల పల్లె వెలుగు** భూమికి జీవం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి వారి సేంద్రిఏరులతోపాటు జీవన ఎరువులు ద్వారా రైతన్నల ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వినూత్న త్న ఆగ్రోటెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ ఎం .చిన్న కేశవ, నాగారాజు, ఏస్ ఓ.ఉదయ రెడ్డి ,హరి డి ఎండి టీం . బిల్లా రాజేష్ యాదవ్ ,ప్రవీణ్ ,వినీత్ పవన్ , దంన్ల లు పేర్కొన్నారు. శనివారం రైతు బడి అగ్రీ షో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ లుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్న అగ్రోటెక్ ఎల్ పి వారి ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మాట్లాడుతువినూత్న అగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి సేంద్రియ జీవన ఎరువులు రైతన్నలకు ఎంతో ఉపయోగకరమని మంచి పంటలు అధిక దిగుబడులు సాధించేందుకు దోహత పడతాయన్నారు. అనంతరం వినూత్న అగ్రో టెక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు యంత్రాలను ప్రదర్శించటం పట్ల రైతు సోదరులు కొత్త వరవడితో నూతన టెక్నాలజీతో , మరియు ఆరోగ్యకరమైన పంటలు పండించేందుకు సేంద్రియ ఎరువులు ఉపయోగించుకుంటూ అధిక దిగుబడును సాధించేందుకు వీలవుతుందన్నారు. అలాగే తమ సంస్థ ఉత్పత్తులైన సేంద్రియ ,జీవన ఎరువుల వాడటం వల్ల అధిక దిగుబడును సాధ్యమై అన్నదాతల ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరిచేందుకు దోహదపడతాయి అన్నారు.

పంటల తెగుళ్ల తట్టుకుని అధిక దిగుబడి సాధించేందుకు వీలవుతుందన్నారు. వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు అగ్రికల్చరల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా 3,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం



ఫిబ్రవరి 26న మహాశి వరాత్రి పర్వదినం సందరరేగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర?యించింది.

# శ్రీశైల మల్లన్న ఆలయానికి కాలిబాట మార్గంలో ఏర్పాట్లు



**శ్రీశైలం ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** )మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందరరేగా అధిక సంఖ్యలో భక్తులు పాదయాత్రగా శ్రీశైలానికి చేరుకుంటున్నారు. పాదయాత్రగా వచ్చే భక్తులు ఆత్మకూరు పట్టణాన్ని చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో వెంకటాపురం చేరుకోవడం జరుగుతుంది. వెంకటాపురం నుంచి అటవీమార్గంలో గోసాయికట్ట, నాగలూటి, దామెర్లకుంట, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మీదుగా శ్రీశైలాన్ని చేరుకుంటారు. అటవీశాఖ సహకారంతో కాలిబాట మార్గంలో దేవస్థానం పలు ఏర్పాట్లు చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పలుచోట్ల వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అటవీమార్గమంతా కూడా 3భాషలలో సూచిక బోర్డులను ఏర్పాటు చేసింది. పలుచోట్ల మార్గం తెలిపేవిధంగా మ్యాపుల బోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ మ్యాపుబోర్డులను కూడా మూడుభాషలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మ్యాపులలో ఆయా ప్రదేశాలలో చేయబడిన ఏర్పాట్లు కూడా పేర్కొనబడ్డాయి. ఏర్పాట్లలో భాగంగా వెంకటాపురం వద్ద చలువపందిర్లు ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా అక్కడ తాత్కాలిక శౌచాలయాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు మజిలీ చేసేందుకు వీలుగా నాగలూటి వద్ద కూడా చలువపందిర్లు వేయబడ్డాయి. అక్కడ నీటి కోనేర్లను కూడా శుభ్రపరచడం జరిగింది. నాగలూటి వద్ద జనరేటర్లతో తాత్కాలిక విద్యుద్దీకరణ కూడా చేయబడింది. కాలిబాట మార్గంలోని దామెర్లకుంట, పెద్దచెరువు వద్ద కూడా చలువపందిర్లు. తాత్కాలిక శౌచాలయాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. దామెర్లకుంట, పెద్దచెరువు ప్రదేశాలకు దేవస్థానం ట్రాక్టర్ల ద్వారా కూడా నీటిసరఫరా చేయడం జరుగుతోంది. భీమునికొలను నుంచి కైలాసద్వారం మెట్లమార్గం వరకు తాత్కాలిక నీటిపైపు వేసి మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయబడ్డాయి. ఈ మార్గంలో ఆరు చోట్ల 1000లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకులను ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా కైలాసద్వారం వద్ద గల 20వేల లీటర్ల సామర్థ్యపు శాశ్వత మంచినీటిట్యాంకు (ఆర్.సి.సి ట్యాంకు)నకు నిరంతరం మంచినీటిని సరఫరా జరుగుతోంది. వీటికి అదనంగా కైలాసద్వారం వద్ద 5వేల లీటర్ల సామర్థ్యం గల 8 సింటెక్సు ట్యాంకులు ఏర్పాటు చేయబడ్డాయి.



# పెట్టుబడును తగ్గించి, అధిక దిగుబడులను సాధించడమే పొలంబడి లక్ష్యం

## - మండల వ్యవసాయ అధికారి కే మహేష్



**కొత్తపల్లి: పల్లె వెలుగు** పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధిక దిగుబడి సాధించడమే పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాధికారి కే మహేష్ అన్నారు శనివారం మండలంలోని దుద్యాల గ్రామం నందు మినుము పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా మాట్లాడుతూ మిత్ర పురుగులను సంరక్షించి, శత్రుపురుగులను సంహరించవచ్చని సూచించారు అలాగే విచక్షణారహితంగా ఎరువులు పురుగుమందులు వాడకూడదని అవసరమేరకు మాత్రమే వాడాలని రైతు లకు వివరించారు మినుములో పల్లాకు తెగులు నివారణకు 200ఎమ్ ఎల్ వేపనూనె 10000 పీపీఎం పిచికారీ చేయాలి.అలాగే ఎకరానికి 20 చొప్పున పసుపు రంగు,నీలి రంగు జిగురు అట్టలు పెట్టాలి. అలాగే ఉద్ధృతి ఎక్కువైతే అవసరాన్ని బట్టి రసాయనిక పురుగు మందులు అయినటువంటి అసిఫెట్ 300గ్రా లేదా ఇమ్మిడ్లాక్లోప్రిడ్ 80ఎమ్ ఎల్ లెదా అసిటామాప్రైడ్ 40గ్రా ఎకరానికి 200 లీ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. సొంత పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు గ్రామ రైతు సేవా కేంద్రాలలో రిజిస్టర్ చేసుకోవాలని ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధారంగానే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవా,పంట నష్ట పరిహారాలు,పంటల భీమా,పంట రుణాలు,సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు మరియు వ్యవసాయ అనుబంధ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శేషు,గ్రామ రైతులు పాల్గొన్నారు



# మార్చి 1 న న్యాయ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయండి




**పల్లె వెలుగు ఫిబ్రవరి 22** కర్నూలు ప్రసున్న న్యాయ కళాశాలలో , మార్చి 1 న విజయవాడలో న్యాయ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ఐలు విద్యార్థి విభాగం నాయకులు,సుమంత్,హనుమంత్ బండారి ఆధ్వర్యంలో విజయవాడలో మార్చి 1 న రాష్ట్ర స్థాయి న్యాయ విద్యార్థుల సదస్సు జరుగుతుంది. ఈ సదస్సును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గా ప్రసాద్ ప్రారంభిస్తారు. సదస్సులో న్యాయ విద్యార్థులకు పలు అంశాలపై, ప్రముఖుల చేత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పర్సనాలిటీ డెవలప్మెంట్, న్యాయ వృత్తిలో రాణించడానికి మెలకువలు,ఆర్బిట్రేషన్ మరియు మీడియేషన్, న్యాయ విద్యార్థుల కెరీర్ కు ఉపయోగపడే పలు అంశాలను వివరిస్తారు. కర్నూలు ప్రసున్న న్యాయ కళాశాల విద్యార్థులు, సదస్సుకు హాజరయ్యేందుకు 9885137475,8125713050 నెంబర్లను సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. న్యాయ విద్యార్థులకు ఉపయోగపడే సదస్సులో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ విద్యార్థులు టీ వి శివ కుమార్, రవి కుమార్, బజారి, శరణ్య,మనీషా మధుమిత మౌనిక, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిబిజి 141,104 మినికిట్లు పరిశీలన

## మేలైన రకంగా టీబీజీ 141 గుర్తింపు ఏఓ..

**పల్లె వెలుగు వెలుగోడు** : మండలం మాధవరం గ్రామంలో రైతుల సాగుచేసిన టీబిజీ -141, టీబీజి-104(చెక్) విబిఎన్8 మినుము మీనికిట్లు క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మరియు నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. టీబీజీ141 మినుము రకం పెద్ద ఆకులు, లావు గింజలతో కుడి 5-6 కాయలు, పల్లాకు తెగులు తట్టుకునే రకం మరియు సగటు ఎకరాకు 9-10 క్వింటాలు దిగుబడి అంచనా వేయడమైనది, టీబీజీ 104, విబిఎన్8 రకాలతో పోల్చితే టీబిజీ 141 మేలైన రకంగా ఉందని తెలిపారు. విబిఎన్8 పంటలో ఆశించిన పల్లాకు తెగులు యొక్క నమూనాలను పరీక్షా నిమిత్తం వారు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్ కుమార్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.



# నీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్... హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు...

ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న : సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప మండల పరిధిలోని కోటపాడు గ్రామ పంచాయతీ లో సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప సొంత నిధులతో స్థానిక గిరిపురం బీసీ కాలనీలో చేతి పంపు కు మరమ్మత్తులు చేయించి నీటి సమస్య ను పరిష్కరించారు... మరమ్మతులకు గురై నీటి సమస్య తో చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప దృష్టికి బీసీ కాలనీ లోనీ ప్రజలు తీసుకెళ్లారు...

ఈ సమస్యను సర్పంచ్ %ణ+ూ% దృష్టిలో ఉంచుకొని వెంటనే తన సొంత నిధులతో చేతి పంపుకు దగ్గర ఉండి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించినందుకు స్థానిక ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి... సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప గ్రామానికి చేసే సేవలు మరువలేనివని , ఇలాంటి సర్పంచ్ మాకు ఉండడం మా అదృష్టమని గ్రామ పంచాయతీ ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు.. సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.. గ్రామంలో ఎటువంటి సమస్య ఉందని తెలిసిన వెంటనే కేవలం 24 గంటల లోపలే పరిష్కరిస్తున్నామని , సమస్యల రహిత గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు ... ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఎటువంటి సమస్య ఉన్న వెంటనే తమ కు తెలియజేయాలని ప్రజలకు తెలిపారు... ప్రస్తుతానికి వేసవి కాలం సమీపిస్తున్న వేల ప్రజలంతా వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రికి వెళ్లాలన్నారు.. ప్రజలకు సేవ చేసేందుకే మేము ఇక్కడ ఉన్నామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో రాజకీయ సీనియర్ నాయకులు , గ్రామ ప్రముఖులు వంకదార సుబ్బ సత్య నారాయణ , పంచాయతీ



కార్యదర్శి మనోహర్ , గ్రామ ప్రజలు , బీసీ కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు...

## స్థానిక ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం:

### ప్రిన్సిపల్ డాక్టర్ - ఇస్రాత్ బేగం :



సిరివెళ పల్లె వెలుగు శిరివెళ్ళ :- ఆదర్శ పాఠశాల- మోడల్ స్కూల్ నందు-

ఆరో తరగతి లో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ పరీక్ష కలదు 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా, ఆంగ్ల మాధ్యమంలో చదువుటకు ఒక మంచి అవకాశం. ఈ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష కలదు. ఈనెల 25వ తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొన గలరు.ఓసి, బీసీలకు 150 రూపాయల రుసుము ఎస్సీ ఎస్టీలకు 75 రూపాయల అరుసుమ చెల్లించి ఆన్లైన్లో ఏదైనా నెట్ సెంటర్లో లేదా స్మార్ట్ ఫోన్ లో దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకున్న తర్వాత దరఖాస్తు ఫామ్ ఆన్లైన్ లోనిది తెచ్చి స్థానిక ఆదర్శ పాఠశాల - శి రివెళ్ళలో అందించవలెను. వివరముల కొరకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఇస్రాత్ బేగం మేడంను సంప్రదించవచ్చు. మొబైల్ నెంబర్ -(9490117206) ధన్యవాదములు. ఇట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయుల బృందం.

## వరి సాగులో డ్రోన్ వినియోగం ఎంతో లాభదాయకం :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 22, పల్లె వెలుగు వరి సాగులో డ్రోన్ల వినియోగం ఎంతో లాభదాయకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం మండలం తుందుర్రు గ్రామంలో వరి పంటకు సోకిన అగ్గి తెగులు నివారణకు డైసోక్లోజోల్ 75%ను డ్రోన్ ద్వారా వెదజల్లే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. డ్రోన్ ఆపరేటర్ మల్లుల శ్రీనివాసరావుతో మాట్లాడుతూ ఎంతవరకు చదువుకున్నారు, డ్రోన్ వినియోగంలో సహాయకులు ఎంతమంది ఉంటారు, ఎకరాకి ఎంత సమయం పడుతుంది, డ్రోన్ ఖరీదు ఎంత, రోజుకి ఎన్ని ఎకరాలు స్ప్రే చేయవచ్చు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీర్ చదువుకున్నానని వ్యవసాయం మీద మక్కువతో వరి సాగు తో పాటు, డ్రోన్ ఆపరేటింగ్ కూడా చేస్తున్నానని తెలిపారు. 2021లో విజయవాడ నుండి ఒక డ్రోన్ కొనుగోలు చేయడం చేయడం జరిగిందని కొంతకాలం వినియోగం తర్వాత దానిని అమ్మి, 2023 లో సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఒక డ్రోన్ ను స్వయంగా తయారు చేసి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒక ఎకరాకు మందును స్ప్రే చేసేందుకు రూ.400/- లు ఛార్జి చేస్తామని, సంవత్సరంలో సుమారు మూడు వేల ఎకరాలు భీమవరం, ఉండి, పెద్ద పుల్లేరు ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా క్రిమిసంహారక మందులను వెదజల్లడం జరుగుతుందన్నారు. సుమారు సంవత్సరానికి 12 లక్షల రూపాయలు ఆదాయంలో పైలెట్, కో పైలెట్ జీతం, బ్యాటరీలు, డ్రోన్ చార్జర్స్ తదితర ఖర్చులు పోను సుమారు రూ. 6 నుండి 8 లక్షల వరకు డ్రోన్ ద్వారా సంపాదించగలుగుతున్నానని తెలిపారు. ఒక ఎకరాకు మందును వెదజల్లేందుకు ఐదు నుండి పది నిమిషాల్లో వరకు సమయం పడుతుందని, ఒక రోజుకు 40 ఎకరాలలో మందును స్ప్రే చేయొచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా స్ప్రే చేయడం వలన నీటి వినియోగం తక్కువగా ఉంటుందని, అలాగే వరి క్షేత్రం మొత్తం సమానంగా మందను వెదజల్లడంతో మందు వృధా కాకుండా, సమయం కూడా చాలా తక్కువ పడుతుందన్నారు. రైతుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం, ప్రయోజనం చేకూరతాయని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివి వరి సాగు, డ్రోన్ ఆపరేటింగ్ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. చాలామందికి మీరు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. మరింత మందికి మీ ద్వారా డ్రోన్ లు ఫ్లై చేయడానికి శిక్షణ ఇవ్వాలని ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోరారు లిరైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన "రైతు రిజిస్ట్రీ" ని సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తుందుర్రు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.దేవి స్వరూప రైతులను వివరాలు అడిగి చేస్తున్న రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింప చేసేందుకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్టరిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 1.15 లక్షల రైతులకు రైతు రిజిస్టరీ పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటివరకు సుమారు 75 వేల మంది రైతులు వివరాలను నమోదు చేసి గుర్తింపు సంఖ్యను అందజేయడం జరిగిందన్నారు. 1.15 లక్షల మంది రైతులలో 90 వేల మంది పీ.ఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. భూమి కలిగిన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెలుతో కూడిన విశిష్ట సంఖ్యను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు నెంబరు, ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ ఫోన్, పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వస్తె ఆన్లైన్లో వివరాలను నమోదు చేసి ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. దీని ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అమలు చేసే పంటల భీమా, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీ, పంట నష్టపరిహారం, తదితర పథకాలను రైతులు సులువుగా పొందవచ్చు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనాలు కొరకు ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ విధానమును రైతులు సద్వినియోగ చేసుకోని లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఈ-పంట నమోదు చేసిన వాటిలో కొన్ని సర్వే నెంబర్లను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఆర్సీ ఈవో జి.బాల నాగేశ్వరి, మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్, తహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో ఎం.మురళి గంగాధర్, గ్రామ సర్పంచ్ ఆరేటి వీరాస్వామి నాయుడు, ఎంపీపీ వాసు, ఏఈఓ బి.దేవీ స్వరూప, డ్రోన్ పైలెట్ ఎం.శ్రీనివాసరావు, రెవిన్యూ వ్యవసాయ శాఖ, రైతు సేవా కేంద్రం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం..!

### కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ




కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 పల్లె వెలుగు ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టితో పాటు అన్ని ప్రమాణికాలలో వైఎస్ఆర్ జిల్లా ముందంజలో కొనసాగడం అభినందనీయం అని.. కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. ఆకాంక్షిత జిల్లాలో "ఆర్థిక పరిపుష్టి - కీ పరార్మేన్స్ ఇండికేటర్" అనే అంశంపై బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో.. ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి... ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు కెనరా బ్యాంక్ డిజిఎం ఆర్తి అగర్వాల్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందరరేగా డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ మాట్లాడుతూ.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారం బహుకరించడం అభినందనీయం అన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారం వరించగా.. అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అందుకోసం సంబంధిత అన్ని రకాల ప్రమాణికాలలో అత్యుత్తమ సేవలు, అన్ని రకాల లక్ష్యాలను సాధించడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నిర్దిష్ట ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ఆయా శాఖల జిల్లా అధికారుల కృషి అభినందనీయం అన్నారు. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో ఆర్థిక పరిపుష్టి అనే ప్రమాణిక పాత్ర 10% శాతమే అయినా.. బ్యాంకర్ల సహకారం ఎంతో కీలకమైనదన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లాల లక్ష్య సాధనలో వైఎస్ఆర్ జిల్లా నోర్దేశించిన అన్ని రంగాల్లో పురోగమనంలో ముందుకు సాగడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నాయని... ఈ విషయంలో డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనివ్వాలన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు లబ్ధి చేకూర్చాలని బ్యాంకు అధికారులను సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ద్వారా.. వారికి నిర్దేశించిన ప్రమాణికాల ఆధారంగా బ్యాంకుల సహకారంతో జిల్లా ఆర్థిక పరిపుష్టి పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసీ ఆడితిసింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ%ఓ% చూపుతున్నారని, జిల్లా పరిపాలన యంత్రాంగం, ఆయా శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 10 రూపాయల నాణేలను మార్కెట్లో సులభంగా చెలామణి అయ్యేలా వ్యాపారులకు అవగాహన పెంచాలని.. జిల్లా యంత్రాంగం బ్యాంకర్లను ప్రోత్సహించిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం జరుగుతోందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఎళీళీణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని, ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధనలో భాగంగా కీ పాయింట్ ఇండికేటర్స్ పై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం... సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శివ క్షేత్రాలలో రెడ్ క్రాస్ వైద్య శిబిరాలకు మందులు పంపిణీ




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహాశివరాత్రి సందరరేగా నంద్యాల జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ఉచిత వైద్య శిబిరాలకు అవసరమయ్యే మందులను అక్కడ వైద్య శిబిరం నిర్వహించే నిర్వాహకులకు పంపిణీ చేయడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారుతి కుమార్, ట్రెజరర్ నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, ప్యాట్రన్ సభ్యుడు సుధా మోహన్ రెడ్డి, మహానంది మండల రెడ్ క్రాస్ కన్వీనర్ అమర్నాథ్ సభ్యుడు స్వాములు బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ కన్వీనర్స్ నూర్ భాషా శ్రీనివాసులు బనగానపల్లె మండలం రెడ్ క్రాస్ కన్వీనర్ సైపుల్ల తదితరులు పాల్గొన్నారు .ఈ సందరరేగా దస్తగిరి మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలో పేచెరువు, నంది మండపం, కైలాస ద్వారం తదితర ప్రాంతాలలో మరియు మహానంది, ఓంకారం, భోగేశ్వరం, యాగంటి, డోన్ బుగ్గ పుణ్యక్షేత్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .వైస్ చైర్మన్ మారుతి కుమార్ మాట్లాడుతూ అవసరమయ్యే మందులు అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి కాత్యాయని మెడికల్ స్టోర్ వారికి రెడ్ క్రాస్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలలో మొట్టమొదటిసారిగా శ్రీశైలంలో రెడ్ క్రాస్ మొబైల్ హెల్త్ వ్యాన్ భక్తులకు అందుబాటులో ఉంటుందని అందులో ఈసీజీ ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ తదితర అత్యాధునిక పరికరాలు ఉంటాయని ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో ఈ వాహనం భక్తుల కొరకు వినియోగిస్తామన్నారు. మహానంది అమర్ యాగంటి సైపుల్ల ఓంకారం శ్రీనివాసులు షరీఫ్ లు మాట్లాడుతూ శ్రీశైలం పరిధిలో దాదాపు ఐదు రోజులకు పైగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మిగతా ప్రాంతాల్లో శివరాత్రి రోజు నుండి మూడు రోజులు పాటు రాత్రి పగలు వైద్య శిబిరాలు రెడ్ క్రాస్ సభ్యుల గ్రామీణ వైద్యుల సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు.

## నిజమైన అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా : కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 22ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని డోన్ ఎమ్మెల్యే, కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. డోన్ పార్టీ కార్యాలయం లో జరిగిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశిస్తున్న 2.0 వర్షన్ కేవలం కలగానే మిగిలిపోతుందని ప్రస్తావించారు. 2029 ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వం తిరిగి విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రూ.30 కోట్లు మంజూరు చేశారని, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. గతంలో డోన్ అభివృద్ధి జరిగిందని ప్రచారం చేసినప్పటికీ, అసలు ప్రగతి ఏమీ చోటుచేసుకోలేదని విమర్శించారు. నిజమైన అభివృద్ధి ఎలా ఉంటుందో తన నాయకత్వంలో చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కుప్పం డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ



కుప్పం ఫిబ్రవరి 21 నంది పత్రిక కుప్పం డిగ్రీ కళాశాలలో 15వ వార్షికోత్సవం సంబరాలు కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినిమా రంగ సంగీత దర్శకుడు అనుదీప్ తన పాటలతో అలరింపజేశారు. కళాశాల చైర్ పర్సన్ బీసీ శాంతా నాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, కెఈసి కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్, ప్రిన్సిపల్ సుధారాణి లు సంగీత దర్శకుడు అనుదీప్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుడి పరిసరాలు, క్యూ లైన్ లను పరిశీలన





### -కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులు సమయమనం పాటిస్తూ దర్శనం చేసుకోవాలి

### -విధులలో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### -అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు

శ్రీశైలం. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందరరేగా శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసిన క్యూలైన్స్,గుడి పరిసరాలు మొదలగు వాటిని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న ఆలయ అధికారులకు మరియు పోలీస్ అధికారులకు ,సిబ్బందికి పలు సూచనలు చెయ్యడం జరిగింది.క్యూలైన్ లలో వేచివున్న భక్తులకు మంచి నీరు, టాయిలెట్స్ ఇలా కనీస సదుపాయాలు కల్పించాలి .కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులు సమయమనం పాటిస్తూ ఎలాంటి తొక్కిసలాటకు తావు లేకుండా దర్శనం చేసుకోవాలని సూచించారు.భక్తులకు ఏదైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే మందులు అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచుకోవాలి.క్యులైన్స్ లలో ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి అప్రమతంగా ఉండాలి.ఆలయ పరిసరాల్లో బందోబస్తు లో ఉన్న సిబ్బంది అధికారులు నిరంతరము అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.క్యూలైన్ లలో వేచివున్న భక్తులకు దర్శనంనకు ఎంత సమయం పదుచున్నది సహేతుకమైన కారణాలను మైక్ ల ద్వారా సమాచారం అందించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీతో పాటు టెంపుల్ ఏఈ వేణు , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . పల్లె వెలుగు :ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన తాతిరెడ్డి శివలక్ష్మమ్మ అను భాధితురాలుకు శనివారం నంద్యాల ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 98,0395 వేల చెక్కును భాధితురాలికి అందించారు. పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని, సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ వెంటనే మంజూరు చేస్తూ భాధితులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## సర్వం శివోహం







ప్యాపిలి, ఫిబ్రవరి 22. హరహర మహాదేవ.. శంభో శంకర అనే శివ నామస్మరణతో చిన్నపూజర్ల గ్రామం లోని పురవీదులు మార్మోగాయి. గ్రామం లోని శివాలయంలో శనివారం గురుస్వాములు, శివస్వాముల ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, జలాభిషేకం చేశారు.శివస్వాముల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం స్వామి వారికి విభూది అలంకారం చేసి,శివస్వాములు విభూది పూసుకుని డోల్ల వాయిద్యాలకు అనుగుణంగా నందికోలు నృత్యం చేస్తూ సర్వం శివోహం, ఓం నమఃశివాయ అంటూ ముందుకు కదిలారు. శివస్వాముల నృత్యాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం స్వామివారిని పల్లకిలో మోస్తూ గ్రామోత్సవాన్ని పురవీధుల్లో కన్నులపండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కర్నూలు విమానాశ్రయానికి అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి పేరు పెట్టెలా కృషి చేస్తా





### ...నరసింహారెడ్డి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చేలా ప్రభుత్వంతో చర్చిస్తా..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు పల్లె వెలుగు ..... కర్నూలు విమానాశ్రయానికి మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును అధికారికంగా పెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందరరేగా నగరంలోని ఏ.క్యాంపు లో ఉన్న ఆయన విగ్రహానికి ఎం.పి పూలమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం అక్కడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.. ఈ సందరరేగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదన్నారు.. బ్రిటిష్ పాలనను ఎదురించి సాయుధ పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. తాను చిన్నతనంలో నర్సింహారెడ్డి పుట్టిన ప్రాంతమైన కోవెలకుంట్లలోనే విద్యాభ్యాసం చేశానని, ఆయన చేసిన పోరాటాలను వింటూనే పెరిగానన్నారు.. ఇక నరసింహారెడ్డి పేరు ను కర్నూలు విమానాశ్రయానికి అధికారికంగా పెట్టేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో చర్చించి త్వరలోనే పేరు పెట్టిస్తామన్నారు.. .అలాగే ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చేలా ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తానని ఎం.పి నాగరాజు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య, నంద్యాల ఎం.పి బైరెడ్డి శబరి, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, మాజీ ఎం.ఎల్.ఏ లు ఎస్వీ.మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి , మాజీ కేడీసీసీబీ చైర్మన్ విజయ మనోహరి, జిల్లా అధికారులు , ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవా సమితి నాయకులు పాల్గొన్నారు..

## 446 మంది లబ్ధిదారులకు ముఖాముఖీ,



కొత్తపల్లి: పల్లె వెలుగు స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనం నందు బీసీ కార్పోరేషన్ రుణాలకు ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 446 మందికి శనివారం ముఖాముఖీ ఎంపీడీఓ మేరి, ఎస్బీఐ మేనేజర్ పవన్కుమార్, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ అఫీసర్ రాజేష్లు నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు గాను బీసీ కార్పోరేషన్ రుణాలకు 726 మంది లబ్ధిదారులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకున్నారన్నారు. వారిలో ముఖాముఖీ నిర్వహించగా 446 మంది లబ్ధిదారులు వారి ధృవపత్రాలతో హాజరు అయ్యారన్నారు. తదుపరి నివేధికలు ఉన్నాతాధికారులకు పంపుతామన్నారు.

## రేపు జరగాల్సిన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయండి - డివైఎఫ్ఐ,,,,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 22 గత కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా గ్రుప్ 2 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేసి రోస్టర్ పాయింట్స్ లో జరిగిన తప్పులను సరిదిద్ది ఎవరికి ఇబ్బందులు లేకుండా చూడాలని శాంతియుతంగా నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనాకు డివైఎఫ్ఐ అండగా ఉంటుందని భారత్ ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వై రాము, జి. రామన్న ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఇంత గందరగోళం నడుమ రేపు జరగాల్సిన గ్రుప్ 2 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. రోస్టర్ లో జరిగిన మిస్టేక్స్ క్లియర్ చేశాకే మెయిన్స్ నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగుల గోడు వినే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనేక పోరాటాలు తర్వాత గ్రుప్ 2 లో 899 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని అయితే రోస్టర్ పాయింట్స్ లో మిస్టేక్స్ ఉన్నాయని నిరుద్యోగులు మొదటి నుంచి తీవ్ర ఆందోళన చెందుతున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఎపిపియస్సి స్పందించి సరిచేయాల్సింది పోయి తప్పు జరిగింది అయినా ముందుకు పోతాము అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రోస్టర్ పాయింట్స్ లో జరిగిన పొరపాట్లును సరి చేసి భవిష్యత్తులో కూడా న్యాయపరమైన చర్యలు రాకుండా ముఖ్యంగా నిరుద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కొరకు సుమారుగా 92250 మంది అభ్యర్థులు అర్హత సాధించారని వారంతా ఇప్పుడు రోడ్లపై ఉన్నారని వారితో సంబంధం లేకుండా ఎపిపియస్సి ముందుకు పోవడం సమంజసం కాదని అన్నారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోస్టర్ విధానంలో తప్పులు ఉండటం వలన గతంలో కోర్టులో తీర్పు ద్వారా కొన్ని రాష్ట్రాలలో నోటిఫికేషన్ రద్దు చేయడం మరియు ఉద్యోగ చేస్తున్న వారిని తొలిగించిన సందరాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో జార?ండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఇదే సంఘటన జరిగిందని గుర్తు చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులకు రోస్టర్ విధానం లో ఉన్న తప్పులిని సరిదిద్దాలని కోరారు. రోస్టర్ సరిచేసి ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.

## సోగరాజు వేదామణి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు



పాములపాడు ఫిబ్రవరి 22 పల్లె వెలుగు నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామములో సోగరాజు శేఖర్ భార్య సోగరాజు వేదామణి అనారోగ్య కారణంగా చనిపోయిన విషయం తెలుసుకొని, సింగపూర్ లో ఉంటున్న అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందరరేగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మీకు అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, నీటి సంఘం డిసి -వైస్ ప్రెసిడెంట్ ఆర్రౌడీ, నెత్తికొప్పుల రత్నాకర్, గాండ్ల రాజేష్, వేమారెడ్డి, బోనపల్లె వినయ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మస్జిద్-ఏ-నూరుల్లా ఖాద్రి ప్రారంభం

### -ఎన్ఎండి ఫిరోజ్





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 పల్లె వెలుగు):ఈ మస్జీద్ నందు జుమ్మా ప్రార్థనలో పాల్గొన్న అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, మస్జిద్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది ముస్లిం సమాజాన్ని ఏకం చేసే కేంద్రంగా మారాలని, ఈ ప్రార్థనాలయం ద్వారా సామాజిక ఐక్యత పెంపొందించాలని ఆకాంక్షించారు.మదరస విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత గురించి వివరించి, నంద్యాలలో విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు.నంద్యాల ముస్లిం ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందరరేలో, మదరసలో హాఫిజ్-ఏ-ఖురాన్ పూర్తి చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించి, వారి భవిష్యత్తుకు దీవెనలు అందజేశారు. మస్జీద్ ఇమాం మౌలానా అబ్దుల్ సలాం కి మసీద్ కమిటీ సభ్యులు, మరియు మస్జీద్ నిర్మాణంలో తోడ్పాటునందించిన దాతలందరికీ ఘనంగా సత్కారం చేశారు.

## బండలాగుడు ఎద్దులకు ప్రత్యేకత దాసరపల్లి గ్రామం

పల్లె వెలుగు దువ్వూరు మండలం : ఫిబ్రవరి:22 నాలుగు పల్ల కోడె ను మూడు లక్షల ఇరవై వేలకు అమ్మడం జరిగింది అమ్మినవారు బోగది రాజగోపాల్ దసరిపల్లే గ్రామం కొన్నవారు శివ గారు బోల్లవరం గ్రామం నంద్యాల జిల్లా



# ప్రజల సమస్యల ను త్వరగా పరిష్కరించాలి- ఎమ్మెల్యే

**పాములపాడు ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** - పాములపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, తహసిల్దార్- జి.సుభద్రమ్మ లతో కలిసి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, మరియు పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు మండల అధికారులు చేతికిచ్చి, ఘన స్వాగతం పలికారు. ఈ గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే గిత్త.జయ సూర్యకు పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ తరపున ఆమె కుమారుడు ఎం రాజశేఖర్, సోషల్ మీడియా ప్రతినిధి దక్కా.శ్రీకాంత్ లు గ్రామంలో ఒకటే నీళ్ల ట్యాంకు ఉన్నదని మరొక నీళ్ల ట్యాంకు మంజూరు చేయాలని, వైయస్సార్ కాలనీ, మరియు ఇతర కాలనీలకు కొత్త విద్యుత్ స్తంభాలు, వాటికి కలెక్షన్లు మంజూరు చేయాలని, బస్టాండ్ దగ్గరలో ప్రయాణికుల కొరకు, విద్యార్థుల కొరకు, ఉద్యోగస్తుల కొరకు పబ్లిక్ లెట్రిన్, బాత్రూంలో మంజూరు చేయాలని వినతిపత్రంసమర్పించారు. వేంపెంట గ్రామ సర్పంచ్ వై. మాణిక్యమ్మ తరఫునుండి రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై. దానమయ్య, నాయకులు కంభం. మోహన్ గౌడ్, ఆదిరెడ్డి లు బీసీ, ఎస్సీ,ఎస్టీ కాలనీలలో వేసవిని ద ృష్టిలో పెట్టుకొని కొత్త బోర్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు మేకల.జాన్ బాబు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, జనసేన నాయకులు జి.సాయి క ృష? లు వినతిపత్రం సమర్పించారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని, పాములపాడు, కొత్తపల్లి, మిడుతూరు మండలాలలోని మెట్ట ప్రాంతానికి కొత్త ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్ కార్యవర్గ సభ్యులు టి.వెంకటేశ్వరరావు కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.స్వామన్న, సిఐటియు నాయకులు ఎం.రాజు, రైతులు అంకన్న, భాస్కర్, సుధాకర్, జనార్దన్ రెడ్డి, వెంకటేశ్వరరావు లు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వచ్చే వేసవిలో నీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు వినతిపత్రం సమర్పించారు. బిసి కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ పెంచాలని, బీసీల అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీ మోహన్ వినతిపత్రం సమర్పించారు. మండలం లో మినీ గోకుల పథకాల లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కొత్తవి శాంక్షన్ చేయాలని కోరుతూ జనసేన పార్టీ జన సైనికుడు రాము ఆధ్వర్యంలో రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. బానకచర్ల గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి, కట్టించి ఇవ్వాలని కోరుతూ సిపిఐ పార్టీ నాయకుడు రమేష్ బాబు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా పాములపాడు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరిస్తానని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఐదేళ్ల వైసీపీ నిరంకుశ పాలనలో ఇబ్బందులు పడిన బాధితులు గ్రీవెన్స్





ప్రజా ఫిర్యాదుల సమావేశానికి పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని వినతులు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండలంలోని ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీడీవో కార్యాలయం ఏవో ఎం.గాయత్రి, ఆర్ఐ- ఖాజాబి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో- విమలమ్మ, హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ పవన్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, పాములపాడు గోవిందు, ఎర్రగూడూరు హరినాథ్ రెడ్డి, వాడాల జనార్దన్ రెడ్డి, భానుముక్కల బండ్లమూరి. వెంకటేశ్వరరావు, భానుముక్కల బండ్లమూరి చంద్రశేఖర్, ముసలిమడుగు రహీం ఖాన్, రుద్రవరం గ్రామ సర్పంచ్ వి. రామస్వామి, చేలిమిళ్ల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు లచ్చల గౌడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్,పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిది





## జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు** ...ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.. శనివారం ఉదయం 178 వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అన్నారు.. మల్లారెడ్డి మరియు సీతమ్మ దంపతుల కుమారుడైన నరసింహారెడ్డి 1806 నవంబర్ 24న నంద్యాలలో రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు.. 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని అయితే అంతకు 10 సంవత్సరాల ముందే 1847లోనే నరసింహా రెడ్డి గారు ఈస్ట్ ఇండియా కంపెనీ మీద తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందన్నారు.. ఈస్ట్ ఇండియా కంపెనీ మీద ఎదురుదాడి చేయడం,రైతులు కట్టే శిస్తుల పై వ్యతిరేక పోరాటం చేయడం ఆ విధంగా విప్లవకారుడిగా ప్రసిద్ధి చెందారన్నారు.... ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రెవెన్యూ శిస్తు కోసం రైతులను పట్టిపీడించడం వీటన్నిటికీ అయిన తిరుగుబాటు చేయడం ద్వారా శిస్తుభరణాన్ని కూడా ఆపారన్నారు... ట్రెజరీ ని ముట్టడించి బ్రిటిష్ అధికారిని హతమార్చడం జరిగిందన్నారు.. అందుకు సంబంధించి అతని మీద కేసు పెట్టి ఉరి తీయడం ద్వారా అతను వీర మరణం పొందారన్నారు... ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఏ మాత్రం భయపడకుండా హక్కుల కోసం పోరాడి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు... ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి పోరాట పటిమ, వీరత్వం, పౌరుషం ప్రతి ఒకరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు... సమాజం కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. స్వప్రయోజనం కోసం కాకుండా దేశం కోసం, సమాజం కోసం ప్రజల సంక్షేమ కోసం తిరుగుబాటు చేసి ప్రాణాలను అర్పించారన్నారు.. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు.. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీమతి బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య లు స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు .. కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, పాల్గొన్నారు..

# విద్యార్థి జీవితంలో క్రీడల ప్రాముఖ్యత ఎంతో ఉంది







## -ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 .పల్లె వెలుగు** ):నంద్యాల టెక్కె భరతమాత గుడి వద్ద ఉన్న నబి స్పోర్ట్స్ అకాడమీ (ఎన్ఎస్ఏ) కు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విచ్చేయడంతో అకాడమీ కోచ్ గౌస్ మరియు క్రీడాకారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. నంద్యాలలో ఒక క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేసి దాదాపు 100 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడల ప్రాముఖ్యత ఎంతో ఉందని, అవి మానసికంగా, శారీరకంగా ద ృఢతను అందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు ఆన్లైన్ గేమ్స్కు ఆకర్షితులవుతున్న నేపథ్యంలో, ఔట్డోర్ గేమ్స్లో పాల్గొనాలని, ప్రతిభ గల క్రీడాకారులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం, ప్రతిభ గల క్రీడాకారులను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్ , మాజీ కౌన్సిలర్లు మిద్దె చిన్న ఉసేని , క ృపాకర్ , ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, అకాడమీ నిర్వాహకులు, కోచ్లు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి



## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** ... నగరంలో చేపట్టిన అభివ ృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం ఆయన బి.క్యాంపు, శరీన్ నగర్, రాఘవేంద్ర నగర్ ప్రాంతాల్లో, పూర్తైన రహదారులు, మురుగు కాలువలు, కల్వర్టు నిర్మాణ పనులను, అలాగే పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివ ృద్ధి పనుల నిర్మాణాల్లో నాణ్యతను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, క్యూరింగ్ పూర్తి అయిన తరువాతనే పనుల చివరి బిల్లులు పెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, డిఈఈలు గిరిరాజు, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈ భాను ప్రతాప్పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్ట్ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి.

## సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ.

## ఈ శ్రామ్ కార్డును జర్నలిస్ట్ లు నమోదు చేసుకోండి .

## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఈ శ్రామ్ కార్డుపై అవగాహన మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం.



**కర్నూలు పల్లె వెలుగు** . ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ తెలిపారు. శనివారం సమాచార శాఖ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ శ్రామ్ కార్డు ప్రయోజనాలు వర్తించే భీమా మరియు నగర కమిటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివ శంకర్ అధ్యక్షత నిర్వహించారు. సమావేశానికి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ,లేబర్ అఫిసర్ రామ్ ప్రసాద్,ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్,జిల్లా కన్వీనర్ నాగేంద్ర లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డి.డి జయమ్మ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం చాలా పథకాలు ప్రవేశపెడుతున్నాయని వాటిని తెలుసుకుని ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ ృత్తి రీత్యా జర్నలిస్ట్ లు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగిన ఇన్సూరెన్స్ పరిహారం సౌకర్యం పొందేలా ఉంటుందన్నారు. ఇలాంటి అవగాహన సదస్సు ఏపీడబ్ల్యూజేఎఫ్ వారు నిర్వహించడం జర్నలిస్టులకు చాలా ఉపయోగమన్నారు.అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ శ్రామ్ కార్డు పేద ,మధ్య తరగతి వారు 16 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు కలిగి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లించకుండా,పీఎఫ్,ఈ ఎస్ ఐ లేని ప్రతి ఒక్కరు దీనికి అర్హత కలిగిన వారని అసంఘటిత కార్మికులుగా ఉండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దీనివలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయితే ఒక లక్ష ,ప్రమాదం లో మరణిస్తే 2 లక్షలు, పూర్తిగా అంగవైకల్యం సంభవిస్తే 2 లక్షల రూపాయలు పొందే అవకాశం ఉందన్నారు.వీటికి దరకస్తూ, మరియు పాలసీ పొందడం అంత కూడా ఆన్ లైన్ లో వెసులుబాటు కల్పించారన్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ ల కోసం పెట్టడం చాలా సంతోషం అన్నారు.అనంతరం లేబర్ ఆఫీసర్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో,కార్మికులు ఎవరన్నా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా జర్నలిస్టు లు తెలుపగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులకు ఈ శ్రామ్ కార్డు నమోదు చేసి లేబర్ కార్యాలయ అధికారులు అందించారు.అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు హుస్సేన్,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, నగర గౌరవాధ్యక్షులు శివకుమార్, నగర అధ్యక్షుడు శివశంకర్, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రమల లు ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ గుర్తింపు పొందిన సంఘంగా ప్రతి ఏడాది కార్మిక శాఖ కు జర్నలిస్ట్ ల నివేదికను అందిస్తుందని ప్రతి ఒక్కరు సభ్యత్వాన్ని నమోదు చేసుకుని జర్నలిస్టులు ఐక్యతగా తమ హక్కులను సాధించేలా ముందుకెళ్లాలని కోరారు.నగరంలో అట్టహాసంగా సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు బసప్ప,శ్రీనివాసులు,ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు,సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణ గుప్తా, జిల్లా నాయకులు బ్రహ్మయ్య,రాజశేఖర్ నాయుడు,పాణ్యం కార్యదర్శి సుజాత,కోశాధికారి మధు,, ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు బాబు,పరుశురాం, నాయకులు నర్సిరెడ్డి, శ్రీరామ్,సాక్షి సబ్ ఎడిటర్స్ గిరిబాబు,రహమతుల్లా, ఓబయ్య,జర్నలిస్ట్ లు శ్రీనివాసులు, రామక ృష?,రఫీక్ బాషా,భాస్కర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతంగాస్కౌట్ జెండా ఆవిష్కరణ.

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య -:



**పాములపాడు ఫిబ్రవరి 22పల్లె వెలుగు :** మండల కేంద్రమైన పాములపాడు లో గల ఆదర్శ పాఠశాల యందు భారత స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ రాబర్ట్ స్టీఫెన్ సన్ స్మిత్ బడెన్ పావెల్ గారి జన్మదినం సందర్భంగా వరల్డ్ థింకింగ్ డే మరియు స్కౌట్ డే గా ఫిబ్రవరి 22 వ తేదీని పురస్కరించుకుంటారు. ఇందులో భాగంగా పాములపాడు ఆదర్శ పాఠశాలలో గత నెలలో స్కౌట్ మరియు గైడ్ యూనిట్ ని ఏర్పాటు చేశారు స్కౌట్ మరియు గైడ్ వారిచే పాఠశాల ప్రిన్సిపల్ నాగ రవీంద్ర స్కౌట్ మాస్టర్ మధు సార్ , గైడ్ కెప్టెన్ వత్సల మేడం స్కౌట్ మరియు గైడ్ పిల్లలచే అదుతేంగా స్కౌట్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి మండల అభివ ృద్ధి కార్యాలయంలో ప్రజా దర్బార్ వేదికకు విచ్చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారికి స్కౌట్ యూనిట్ తరపున ప్రత్యేకమైన స్కౌట్ స్కార్ే్ని హానర్ చేయడం జరిగింది. అలాగే మండల రెవెన్యూ ఆఫీసర్ సుభద్రమ్మ మేడం, ఎంపీడీవో చంద్రశేఖర్ గారిని, ఎంఈఓ బాలాజీ నాయక్ గారిని స్కౌట్ స్కార్ే్ తో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్కౌట్లను నియమించే ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్వఛరేదంగా అన్ని వేళలలో సహాయ సహకారాలు అందించడం. కాబట్టి పాములపాడు మండల ప్రజలకు మాతోపాటు మీరు కూడా సేవలందించడానికి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని స్కౌట్ యూనిట్ ని మరియు పాఠశాల ప్రిన్సిపల్ నాగ రవీంద్ర గారిని, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాములపాడు గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ గారు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వేణుగోపాల్ గారు, కో ఆప్టెడ్ మెంబర్ రామ్మోహన్ గారు, పాఠశాల పి.డి సాయి క ృష? సార్ గారు, నాగమల్లయ్య సార్ గారు మరియు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది



# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిది







## జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు** ...ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు దేశం కోసం చేసిన త్యాగం మరువలేనిదని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.. శనివారం ఉదయం 178 వ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాలు లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులు అర్పించారు..ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు గొప్ప స్వాతంత్ర సమరయోధుడు, గొప్ప విప్లవకారుడు అన్నారు.. మల్లారెడ్డి మరియు సీతమ్మ దంపతుల కుమారుడైన నరసింహారెడ్డి 1806 నవంబర్ 24న నంద్యాలలో రూపనగుడి గ్రామంలో జన్మించారన్నారు.. 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని అయితే అంతకు 10 సంవత్సరాల ముందే 1847లోనే నరసింహా రెడ్డి గారు ఈస్ట్ ఇండియా కంపెనీ మీద తిరుగుబాటు చేసిన చరిత్ర ఉందన్నారు.. ఈస్ట్ ఇండియా కంపెనీ మీద ఎదురుదాడి చేయడం,రైతులు కట్టే శిస్తుల పై వ్యతిరేక పోరాటం చేయడం ఆ విధంగా విప్లవకారుడిగా ప్రసిద్ధి చెందారన్నారు.... ఈస్ట్ ఇండియా కంపెనీ వారు రెవెన్యూ శిస్తు కోసం రైతులను పట్టిపీడించడం వీటన్నిటికీ అయిన తిరుగుబాటు చేయడం ద్వారా శిస్తుభరణాన్ని కూడా ఆపారన్నారు... ట్రెజరీ ని ముట్టడించి బ్రిటిష్ అధికారిని హతమార్చడం జరిగిందన్నారు.. అందుకు సంబంధించి అతని మీద కేసు పెట్టి ఉరి తీయడం ద్వారా అతను వీర మరణం పొందారన్నారు... ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి ఏ మాత్రం భయపడకుండా హక్కుల కోసం పోరాడి ఆయన జీవితాన్ని అంకితం చేశారన్నారు... ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి పోరాట పటిమ, వీరత్వం, పౌరుషం ప్రతి ఒకరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, సూార్తిదాయకం అన్నారు... సమాజం కోసం పనిచేయాలనే సూార్తిని ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. స్వప్రయోజనం కోసం కాకుండా దేశం కోసం, సమాజం కోసం ప్రజల సంక్షేమ కోసం తిరుగుబాటు చేసి ప్రాణాలను అర్పించారన్నారు.. అతను కర్నూలు వాసి అవడం మనందరికి గర్వ కారణమన్నారు.. అంతకుముందు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీ పాటి నాగరాజు, నంద్యాల పార్లమెంటు సభ్యులు శ్రీమతి బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య లు స్థానిక ఏ క్యాంప్ లో ఉన్న ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు .. కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డీఎంహెచ్వో శాంతి కళ, పర్యాటక శాఖ అధికారి విజయ, మెప్మా పీడీ నాగ శివలీల, ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీశ్రీశ్రీ హాజరత్ అల్లీ సాహెబ్ ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,,,,,



**గోనెగండ్ల పల్లె వెలుగు ఫిబ్రవరి 22** ఎమ్మిగనూరు గోనెగండ్ల మండలంలోని హెచ్ కైరవాడి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ అల్లీ సాహెబ్ స్వాముల వారి ఉరుసు మహోత్సవం సందరరేగా హెచ్ కైరవాడి గ్రామంలో పర్యటించి శ్రీశ్రీశ్రీ హజరత్ అల్లీ సాహెబ్ స్వాముల వారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అన్నదమ్ముల లాగా కలిసి మెలసి ఉండే విధంగా చల్లగా దీవించాలని స్వామిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# మిర్చి క్వింటాలు ధర 25 వేలుతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



## ఎపి. రైతు సంఘం.

**బేతంచెర్ల ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** బేతంచెర్ల రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు రంగాపురం, అంబాపురం గ్రామాల్లోని రైతులు పండించిన పంటలను పరిశీలించడం జరిగింది ప్రస్తుతం రైతుల కల్లాలలో మిర్చి, పొలాల్లో పొగాకు పంటలున్నాయి. వ్యాపారస్థులు వివిధ రకాల పేర్లతో పొగాకు ను తక్కువ ధరకు అడుగుతున్నారు. అలాగే మిర్చిని అతి తక్కువ ధరకు అంటే ఒక క్వింటాలు మిర్చి 11 వేలు రూపాయలు ధరకైతే కొంటామంటున్నారు. గత సంవత్సరం ఒక క్వింటా 25 వేలు రూపాయలు ధరతో కొనుగోలు జరిగింది. ఇప్పుడు గత సంవత్సరం ధరతో పోల్చితే సగం ధర కన్న తక్కువ అన్న మాట. పెట్టుబడులు,కూలిరేట్లు గతం కంటే పెరిగాయి ఇప్పటి మిర్చిరేటు క్వింటాలు 11 వేలంటే, ఎకరాకు రైతుకు 60 నుండి 70 వేలు దాకా నష్టం వస్తుందని మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. బేతంచెర్ల మండల పరిధిలోనే ఒక వెయ్యి ఎకరాలకు పైనే మిర్చి పంటను, 8 వందల ఎకరాలలో పొగాకును, 5 వేల ఎకరాలలో మొక్క జొన్న పంటను,కంది, శనగ, పచ్చ జొన్న తదితర పంటలను సాగు చేశారు. ఏ పంటకూగుడా ఈ సంవత్సరం గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించలేక పోయింది. పెట్టుబడి దారులకు అన్ని విధాలా పాలక ప్రభుత్వాలు రాయితీలు, రుణ మాఫీలు చేస్తాయిగానీ దేశానికి అన్నం పెట్టే రైతును ఏ మాత్రం ఆదుకోవు. రైతులను అప్పుల ఊబి లోకి ప్రభుత్వాలే నెట్టుతున్నాయి. చేసిన అప్పులు



తీర్చలేక దిక్కు తోచని స్థితిలో రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. అందువల్ల రైతులు పండించిన అన్ని పంటను మద్దతు ధరతోపాలక ప్రభుత్వాలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి కొనుగోలు చేసి,రైతులను ఆదుకోవాలని ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల కార్యదర్శి పి. రామ మోహన్, సంఘం సీనియర్ నాయకులు ఎన్. కిష్టన్న, కిలారి రామతిమ్మారెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్లు, రాజేంద్ర ప్రసాద్,ప్రమీలమ్మ, నాగ లక్ష్మి,బావమ్మ పాల్గొన్నారు.

# నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు

## జగన్నాథ గట్టు జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాలు అభివృద్ధి
## జర్నలిస్ట్ ల పిల్లలకు 100శాతం విద్యారాయితీ
## జర్నలిస్ట్ ల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం
## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్)

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నగరంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జగన్నాథ గట్టు జర్నలిస్ట్ ల ఇళ్లస్థలాలు అభివృద్ధి,జర్నలిస్ట్ ల పిల్లలకు 100విద్యారాయితీ వంటి సమస్యలపై లక్ష్యంగా పనిచేస్తామని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) నాయకులు పేర్కొన్నారు. శనివారం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ లో నీలం సత్యనారాయణ,చిన్న రామాంజనేయులు అధ్యక్షతన జర్నలిస్ట్ ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు నగర కమిటీ నూతన కార్యవర్గంను ప్రజాస్వామ్య పద్ధతిలో నియామకం చేశారు. అనంతరం శేషఫణి,కంది వరుణ్ కుమార్,లీగల్ ఆడ్వజర్ గురుప్రసాద్ చిన్న రామాంజనేయులు మాట్లాడారు. సమాజంలో జర్నలిజం ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. అలాంటి జర్నలిస్ట్ లు నేడు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. సంస్థల టార్గెట్ లను పూర్తిచేయలేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా వార్తలు రాసే సమయంలో సైతం సంకెళ్లు వేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. మరోవైపు సరైన వేతనాలు లేకుండా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. ఇలాంటి నేపథ్యంలో జర్నలిస్ట్ ల సంక్షేమ పథకాలు నీరు గారుస్తున్న దుస్థితి ఉందన్నారు. కావున యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లను చైతన్యం చేసి పెండింగ్ లో ఉన్న సమస్యలపై న్యాయం జరిగేవరకు దీరకాల పోరాటాలు సాగిస్తామని చెప్పారు. భవిష్యత్ లో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) పోరాటాలకు జర్నలిస్ట్ లు తమ మద్దతు తెలియచేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్,విజయ్ కుమార్,పరమేష్, చంద్రమోహన్,యూసుఫ్ ఖాన్,మల్లికార్జున,విజయ్ కుమార్, గంగాధర్,విజయ్ కుమార్,వరప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్,వివిధ సంస్థల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



**నగర కమిటీ :**

అధ్యక్షులు పి.నాగేంద్రుడు,
ప్రధాన కార్యదర్శి జి.మునిస్వామి,
కోశాధకారి యు.రాజశేఖర్,
ఉపాధ్యక్షులు వి.ప్రసాద్,
ఎన్.కె.మధు,
డి.సంజీవయ్య,
సహాయ కార్యదర్శులు టి.జయబాబు,
రవి గౌడ్,
మధుసూదన్,
ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి.రవి.
ఆర్.చంద్రశేఖర్,
ఈ.రవిశంకర్ గౌడ్,
పి.సుంకన్న,రాజు,
పి.జయరాజు,
ఎన్.వజ్రరాజు.

# బోర్డుల పై తనిఖీ



**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని నందికుంట, కొత్తపల్లి, శివపురం, గోకవరం, దుద్యాల గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనిచేసిన పని ప్రదేశంలో ఉన్న పేర్ల సూచిక బోర్డులను ఎన్ఆర్ఆజీఎస్ జిల్లా విజిలెన్స్ ఇంచార్జ్ అధికారి బాలాజీ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో పలు గ్రామాల్లో ఉపాధి కూలీలు చేసిన పనులకు సంబంధించిన పేర్ల సూచిక బోర్డులను పరిశీలించామన్నారు. మండలంలో గతంలో సామాజిక బృందం గ్రామాల్లో ఆడిట్ సమయంలో పర్యటించినప్పుడు పనుల వద్ద పేర్ల బోర్డులు లేవని సూచించారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామాల్లో ఉపాధి కూలీలు పనులు చేసిన పనుల వద్ద పేర్ల బోర్డులను పరిశీలించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా అన్ని ప్రాంతాల్లో పనులకు సంబంధించిన పేర్ల బోర్డులు ఉన్నాయన్నారు. ఈ తనిఖీల్లో ఈసీ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఓబులమ్మ, కిరణ్ కుమార్, శ్రీరాములు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్ట్... ఏడు ద్విచక్ర వాహనాల స్వాధీనం



**పల్లె వెలుగు ఫిబ్రవరి:22** ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి, 2 లక్షల 50 వేల రూపాయల విలువైన 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కడప జిల్లా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం సాయంత్రం జమ్మలమడుగు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జమ్మలమడుగు మండలం గొరిగనూరుకు చెందిన మిద్దె రాముడు, పోరెడ్డి నాగేశ్వర్ రెడ్డిలు బైకులు దొంగతనం చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులను జల్సా ఖర్చులకు వాడుకునే వారన్నారు. జమ్మలమడుగులో 3, ప్రొద్దుటూరు లో 2, రైల్వే కోడూరు, తిరుపతిలో ఒక్కొక్కటి చెప్పిన మొత్తం 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసామన్నారు. వెంకటేశ్వరరావు, డిఎస్పి, జమ్మలమడుగు

## చాపాడు మండలం అయ్యవారిపల్లె పీహెచ్సీలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న సింధు ఆత్మహత్యాయత్నం ,



**పల్లె వెలుగు ఫిబ్రవరి:22** ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చిన ఏఎన్ఎంలు .. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ ఉన్నాయని, సెలవు ఇవ్వాలని కాళ్లు పట్టుకున్న సెలవు ఇవ్వని వైద్యాధికారులు , ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఎన్జీవో సంఘం నాయకులు పరామర్శ, ఏఎన్ఎం లను వేధిస్తున్న వైనంపై ఎన్జీవో నాయకులకు కన్నీళ్లు పెట్టుకొని చెప్పుకున్న ఏఎన్ఎంలు, ఏఎన్ఎం విషయం వైద్యాధికారి ద ృష్టికి తీసుకెళ్లిన నన్ను ఎవరూ బెదిరించలేరంటూ వ్యాఖ్యానించిందని ఆవేదన... ఏఎన్ఎంల సమస్యలను కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్తామన్న ఎన్జీవో సంఘం నాయకులు.. వైద్యాధికారి కావ్య మాధురి, ఎం ఎల్ హెచ్ పి ఉష వేధింపులే కారణం అంటున్న సిబ్బంది

## ఎత్తి పోతల ద్వారా మెట్ట భూములకు సాగునీరు ఇవ్వండి.

**పల్లె వెలుగు - వెలుగోడు :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లో ఉన్న మెట్ట భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలని, రాష్ట్ర బడ్జెట్లో 15శాతం నిధులు ఇరిగేషన్ కు కేటాయించాలని, ధరల స్థిరీకరణకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి రైతు సంఘము జిల్లానాయకులు మెమొరాండం ఇచ్చారు. వేల్పనూరు లోని స్వగ ృహ%శీ% నందు శనివారం ఎమ్మెల్యే ను కలిసిన నాయకులు సిద్దాపురం చెరువు నుంచి ఎత్తిపోతలను ఏర్పాటు చేసి ఆత్మకూరు మండలం లోని చెరువులకు నీళ్లు ఇవ్వాలని , వెలుగోడు గాలేరు కు రివిట్మెంట్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజశేఖర్ , జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రుడు ,మండల కార్యదర్శి వీరన్న, అవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ వెలుగోడు రైతులు ఎల్లాల క ృష?డు , రవీంద్ర,పెద్ద నాగన్న తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పై కక్ష్య సాధింపు చర్యలు అపాలి

**- నిజాలను నిరభయంగా రాసే జర్నలిస్టులపై అక్రమ కేసులు పెరిగిపోతున్నాయి**
**- ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం**
**- జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**
**- జిల్లా ఎస్పీకి విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు**
**- ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీ ని ఆవిష్కరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు,పల్లె వెలుగు** .... నిజాలను నిరభయంగా రాసే జర్నలిస్టులపై కొంతమంది పోలీసు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, సీనియర్ నాయకులు అశోక్ గౌడ్ అన్నారు. పత్తికొండ లో పేకాట పెరిగిపోతుందని వార్తలు రాసిన జర్నలిస్టులను టార్గెట్ చేసి వివిధ కారణాలతో కేసులు నమోదు చేయడంపై శనివారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పత్తికొండ లో నాలుగు నెలల క్రితం జోరుగా పేకాట జరుగుతోందని కొంత మంది రిపోర్టర్లు కథనాలు రాశారన్నారు. అయితే మనసులో ఉంచుకొని స్థానిక పోలీసులు ఒక్కొక్క జర్నలిస్టు పై కేసు నమోదు చేస్తున్నారని అన్నారు. 5 రోజుల క్రితంసాలు రంగడు అనే హంస వాయిస్ దినపత్రిక రిపోర్టర్ మూడేళ్ల క్రితం ఓ వ్యక్తికి బ్యాంక్ ద్వారా ఇంటి లోన్ మంజూరు చేయిస్తే.. ఇప్పుడు రూ.2 లక్షలు డ్రా చేసుకొని వాడుకున్నారని ఫిర్యాదు చేయించడం, పోలీసులు వెంటనే కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేవలం పేకాట పెరిగి పోయిందని, ఓ పోలీసులు అధికారి అండదండలు అందిస్తున్నారని వార్తలు రాసినందుకు మనసులో పెట్టుకొని ఇలా కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. అంతేకాక మరో ముగ్గురు జర్నలిస్టులు కూడా ఉన్నారని, వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల మీద నమోదు అయినా కేసులపై పూర్తి స్థాయిలో విచారించి న్యాయం చేయాలని కోరారు. వార్తలు రాసే ప్రతి జర్నలిస్టు పై కేసులు పెడితే నిజాలను నిరభయంగా వెలుగులోకి తీసుకువచ్చే పరిస్థితి ఉండదన్నారు. కనుక వార్తలు స్వేఛగా రాసే పరిస్థితి కల్పించాలని కోరారు.



**ఏపీయూడబ్ల్యూజే 2025 డైరీని ఆవిష్కరించిన ఎస్పీ:** ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 2025 డైరీని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. జర్నలిస్టులు అంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి కలవచ్చు అన్నారు. పోలీసులు తప్పకుండా జర్నలిస్టులకు అండగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ లు గౌస్, శ్రీనివాస్ నాయక్, 99టీవీ స్టాఫ్ రిపోర్టర్ మస్తాన్, భాస్కర్, సిరిగిరి మద్దిలేటి, గుండ్ల మల్లపురం మధు, వీడియో జర్నలిస్టు దామోదర్ పాల్గొన్నారు.

## ఈనెల 23వ తేదీన షెడ్యూల్ ప్రకారం యథాతథంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు

**-: తప్పుడు ప్రచారం నమ్మొద్దు**
**-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

**అనంతపురం, ఫిబ్రవరి 22 : పల్లె వెలుగు**- ఫిబ్రవరి 23న ఆదివారం జరగబోయే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథాతథంగా జరుగుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ, గ్రూప్-2 మెయిన్స్ వాయిదా అంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న తప్పుడు ప్రచారం నమ్మొద్దని, ఏపీపీఎస్సీ నుండి అందిన సమాచారం మేరకు గ్రూప్ -2 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా జరుగుతాయని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు పేపర్-2 జరుగుతుందని కమిషన్ తెలిపిందని తెలిపారు. అభ్యర్థులు 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## శ్రీ మద్దులేటీ స్వామిని దర్శించుకున్న ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ ఈవో



**బేతంచెర్ల ఫిబ్రవరి 22( పల్లె వెలుగు** మాఘ మాస స్థిరవాసరాన్ని పురస్కరించుకొని ఉరుకుంద ఈరన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఈవో మరియు వేద పండితులు అర్చక పరివారము మరియు ఇతర సిబ్బంది అందరూ విచ్చేసి,శ్రీమద్దిలేటి నరసింహస్వామివారికి వారము చేసుకోవడం జరిగినది. ఇందులో భాగంగా భాజా భజంత్రీలు నడుమ ఊరేగింపు మరియు స్వామి అమ్మవార్లకు ఇరువురికి పట్టు వస్త్ర సమర్పణ చేసి, శ్రీ మద్దిలేటి నరసింహస్వామి వారికి నీరాజనం, మంత్రపుష్పములు సమర్పించడం జరిగినది. ఇందులో మద్దిలేటి నరసింహస్వామి దేవ స్థానం కార్యనిర్వహణాధికారి మరియు ఉప కమీషనర్ ఎం. రామాంజనేయులు ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి







**మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి.**
**,,,, అంగన్వాడీ టీచర్లకు కొనసాగుతున్న నాల్గవ రోజు శిక్షణ**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 22** చిన్న పిల్లలకు విద్య, పోషణతోపాటు వారి సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ లు తెలిపారు. మండల కేంద్రమైన నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జ్ఞాన జ్యోతి" 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గత నాలుగు రోజులుగా అంగన్వాడి టీచర్లకు చిన్నపిల్లలకు ఆటల పాటలతో అక్షర జ్ఞానాన్ని కలిగిస్తూ పాఠశాలపై ఆసక్తిని పెంపొందించే వివిధ బోధన కృత్యాలను కె ఆర్ పి సుచరిత, రిసోర్స్ పర్సన్స్ సుధా వతి, గుణశేఖరమ్మ, సురేఖ, ఉమేష్, నాగరాజు, ఉరుకుందు, సురేష్ లు అంగన్వాడీ టీచర్లకు బోధన కృత్యాలను అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ లు మాట్లాడుతూ సపోర్టు ఆంధ్రాస్ లర్నింగ్ ట్రాన్స్ఫార్మేషన్ (సాల్ట్) కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, సెకండరీ విద్యలో పునాది అభ్యసనం యొక్క నాణ్యతను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే ఈ కార్యక్రమానికి ప్రపంచ బ్యాంకు నిధులను అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని సుమారు 50 లక్షల మంది విద్యార్థుల అభ్యసన నాణ్యతను మెరుగుపరచడమే ఈ సాల్ట్ యొక్క దీరకాలిక లక్ష్యం అన్నారు. పిల్లలను పాఠశాలకు వెళ్లడానికి సిద్ధం చేయడం ద్వారా పునాది అభ్యసన నాణ్యతను బలోపేతం చేయడం, దానిని కొనసాగించడం, అన్ని గ్రేడులలో ఉపాధ్యాయుల విద్యార్థుల మధ్య పరస్పర సంబంధాల నాణ్యతను మెరుగుపరచడం ద్వారా మంచి ఫలితాలను నిలుపుకోవడం మరియు ప్రస్తుతము ఉన్న అభ్యసన లోపాన్ని పరిష్కరించడమే సాల్ట్ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాష్ట్రస్థాయి మరియు పాఠశాల స్థాయిలో చేసే అంచనాల ఆధారంగా పిల్లలలో విద్యా నైపుణ్యాలు పెంపొందించడానికి అవసరమైన బోధన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయులకు తగిన అవకాశాలు కల్పించడం ద్వారా ఆశించిన ఫలితాలను సాధించవచ్చు అన్నారు. పిల్లలకు విద్యను అందించడం సమాజం యొక్క బాధ్యత అని , తల్లిదండ్రులు, వాలంటీర్లు మరియు ఇతర సభ్యుల భాగస్వామ్యంతో వివిధ సామాజిక కార్యక్రమాలు మరియు వేడుకలను నిర్వహించడం ద్వారా పిల్లలకు అభ్యసన వాతావరణన్ని కల్పించడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు మరియు సమాజంలోని సభ్యులు మరింత బహిరంగ మరియు ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరుచుకోవచ్చున్నారు. ఇది పిల్లలు నేర్చుకోవడంలో ఎక్కడ సహాయం అవసరము మరియు దానిని ఎలా అందించగలరో బాగా గుర్తించడానికి వీలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు మరియు సంఘ సభ్యుల మధ్య అవగాహనను పెంచుతుంది అని అన్నారు. పిల్లల విద్యలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. తరచుగా వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు పిల్లలు మరియు వివిధ సంఘ సభ్యుల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చునన్నారు. ఆటల పాటల ద్వారా పిల్లలకు చక్కటి కృత్యాలను చేస్తూ పిల్లలలో దాగివున్న సృజనాత్మకతను అర్థం చేసుకుంటూ వారికి మంచి భాషా , గణిత జ్ఞానాన్ని సులభంగా బోధన కృత్యాలను అందించాలన్నారు. కె ఆర్ పి సుచరిత, రిసోర్స్ పర్సన్స్ గుణశేఖరమ్మ, సురేఖ, సురేష్, ఉరుకుందు, నాగరాజు, ఉమేష్ లు బాల్య ఆరంభ దశలో సంరక్షణ మరియు విద్య భారత దేశంలో ఇటీవల పాలసీ విధానాల గురించి, పిల్లల స్వభావాలు అభ్యసన మరియు మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపే అంశాలు, పిల్లల సమగ్ర అభివృద్ధి అంశాలు కృత్యాలు, శారీరక భాష, మేధాబివృద్ధి మరియు సృజనాత్మకత, సామాజిక భావోద్వేగం, అభివృద్ధి కోసం కృత్యాలు బోధనోపకరణములు మరియు కమ్యూనిటీ భాగస్వామ్యం సామాజిక కార్యక్రమాలు, పాఠశాల సంసిద్ధత, సపోర్టు అంధ్రాస్ లర్నింగ్ ట్రాన్స్ఫార్మేషన్ (సాల్ట్) కార్యక్రమం మొదలగు అంశాలకు సంబంధించిన వాటిని కృత్యాల ద్వారా పిల్లలకు ఎలా అందించాలో అంగన్వాడి టీచర్లకు శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు సుదర్శన్ రెడ్డి రఘునాథ్ లు కె ఆర్ పి సుచరిత, రిసోర్స్ పర్సన్స్ సుధా వతి గుణశేఖరమ్మ, సురేఖ, ఉరుకుందు, నాగరాజు, సురేష్, ఉమేష్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## పోరాట యోధుడు 'ఉయ్యాలవాడ' నరసింహారెడ్డి

**- రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**



**పల్లె వెలుగు ప్రొద్దుటూరు : ఫిబ్రవరి:22** ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెడ్డి సంఘంరాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప ధీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. నరసింహారెడ్డి చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తొలి స్వాతంత్ర ఉద్యమానికి 100 సంవత్సరాల ముందే దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి నరసింహారెడ్డి అని అన్నారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసింహారెడ్డిని ఉరి తీసింది బ్రిటీష్ ప్రభుత్వం అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయ భ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తలని కోయిలకుంట్ల కోటలో ఉరి కొయ్యకు వేలాడదీశారని అయన గుర్తు చేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసింద న్నారు. అలాంటి గొప్ప వ్యక్తి వర్ధంతిని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నరసింహారెడ్డిది కూడా కడప జిల్లానే, ఒకప్పుడు కోయిలకుంట్ల కడప జిల్లాలో భాగమే, తరువాత కర్నూలు జిల్లాలో కలిపారన్నారు. అందువలన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కడప జిల్లా వాసిని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేనాటి సూర్యచంద్రుల కోట ఓబులరెడ్డి, పొద్దుటూరు మండల ఉపాధ్యక్షులు ఆసం దస్తగిరి రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పొలిమేర అమర్నాథ్ రెడ్డి, అమ్మిరెడ్డి రమణారెడ్డి( చిన్న) లక్ష్మీనారాయణ రెడ్డి, జి. సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు బ్రహ్మానంద చారి

**బనగానపల్లె ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** విద్యను అభ్యసించడం ద్వారానే బంగారు భవిష్యత్తు ఉంటుందనిబనగానపల్లె మండలం నందివర్గం ఎస్సీ హాస్టల్ నందు శ్రీ జెకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానంద చారి అన్నారు శనివారం బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో నందివర్గం సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బ్రహ్మానంద చారి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల్ భవిష్యత్తు అని కష్టపడితే విజయం మీదేనని అన్నారు స్వామి వివేకానందుడు నీ విజయానికి నువ్వే కర్తవు నీ పతనానికి నీవే కర్తవు దానికి ఎవరిని బాధ్యులు చేయక్కని అంటాడని నీవు ఆహారం తీసుకుంటే నీకు ఆకలి తీరుతుందని దెబ్బ తగిలితే నువ్వే బాధపడతావని అలాగే బాగా కష్టపడి చదివితే విజయం నీది అని బ్రహ్మానంద చారి అన్నారు హాస్టల్ వార్డెన్ ఎం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ అబ్దుల్ కలాం విశిష్టతని వివరించారు నిరంతరం మేము విద్యార్థుల చదువుపై దృష్టి పెట్టి చదివిస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మహమ్మద్ రఫీ డి భాస్కర్ రెడ్డి ఎం మధు శేఖర్ మోసు విషు?వర్ధన్ మొదలగువారు మాట్లాడినారు అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బ్రహ్మండచారి బహుమతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు



## నూతన వధువుకు ఆశీస్సులు



**బనగానపల్లె ఫిబ్రవరి 21 పల్లె వెలుగు** సంజామల మండలం రామిరెడ్డి పల్లె గ్రామ వైయస్సార్ పార్టీ కార్యకర్త ఓబులేసు కుమార్తె ముహూర్త కార్యక్రమానికి శనివారం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట ప్రచార కార్యదర్శి సిద్ధం రామ్మోహన్ రెడ్డి, ఇతర కార్యకర్తలు ఉన్నారు.

## నందికొట్కూరు ప్రొఫెషన్ మరి ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసిన అసిస్టెంట్ కమిషనర్.



**నందికొట్కూరు ఫిబ్రవరి 22 పల్లె వెలుగు**ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కర్నూల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆర్ హనుమంతరావు శనివారం నందికొట్కూర్ ఎక్సైజ్ స్టేషన్ ను సందర్శించి తనకి చేపట్టారు. ఈ సందర్భగా ఆయన స్టేషన్ పరిధిలో అమలవుతున్న 2.0 మరియు ఎక్సైజ్ నేరాల వివరాలను ఎస్ఐ జాఫరూల్లా ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణ మరియు వివిధ మండలాల్లో ఉన్న మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా పర్యవేక్షణ క్రమం తప్పకుండా ఉండాలన్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.హెడ్ కానిస్టేబుల్ పద్మనాభం, కుమారి శ్వేత రాణి పాల్గొన్నారు.

## రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ నందు పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 23 పల్లె వెలుగు** నంద్యాల పట్టణం నబి నగర్ నందు గల రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, "చిన్నారుల మెదడుల్లో శోధించు - సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. అదే విధంగా నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం నంద్యాలలో ఎన్ఎండి ఫరూక్ గెలుపులో కీలక పాత్ర పోషించారని వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. "శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకాశాలను అందించగలదని ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల ప్రదానం చేయడం జరిగింది . ఎన్ఎండి ఫిరోజ్ విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్ ఇషాక్ వలి , ఏపీపీయూఎస్ఎంఏ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ,నవభారత్ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ ,మొయిన్ ,వికాస్ స్కూల్ కరెస్పాండెంట్ షాహింషా వలి, సాయివాణి స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ బాషా, నలంద స్కూల్ కరెస్పాండెంట్ ఉత్తెజ్, నేషనల్ స్కూల్ ఖాజాహుస్సేన్ , అభ్యుదయ హుస్సేన్ వలి ,రవి , ఆలాహ్ స్కూల్ ఇరాన్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు



## రైతులతో రీ సర్వే పై ఏర్పాటు చేసిన గ్రామసభ పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22, పల్లె వెలుగు** రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరించేందుకే రీ సర్వే నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు భీమవరం మండలంలో రీ సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన తుందుర్రు గ్రామంలో జరుగుచున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, సరిహద్దుల మ్యాపులను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో రీ సర్వే పై ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్నారు. తొలుత రైతులతో మాట్లాడుతూ రీ సర్వే ప్రయోజనాలను వివరించి, వారికి ఉన్న సందేహాలను నివ ృత్తి చేశారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులకు సంబంధించి రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. దస్తావేజులలో తప్పులు ఏమైనా ఉంటే అధికారులు ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుచుదన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యజమానులకు తెలియజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు ఏమైనా తెలియజేస్తే నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు ప్రయోగాత్మకంగా తప్పులు లేకుండా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు ముందుగా సమాచారం అందించిన తర్వాతే సర్వే నిర్వహించాలన్నారు. రైతులు అభ్యంతరాలను ప్రామాణికంగా తీసుకుని వాటిని నివ ృత్తి చేయాలని అన్నారు. దస్తావేజులు తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. గ ృహ నిర్మాణాలకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి.. జిల్లా కలెక్టర్ తుందుర్రు గ్రామంలో ఎన్ని లేఔట్లు ఉన్నాయి, ఎంతమంది లబ్ధిదారులు గ ృహ నిర్మాణాలు చేసుకున్నారు తదితర వివరాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ 39 లబ్ధిదారులకు కేటాయించిన లేఅవుట్ బాగా లో లైన్ ఏరియాలో ఉందని, గ ృహ నిర్మాణాలకు అనువుగా లేదని జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులను ప్రోత్సహించి గ ృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ-శ్రమ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను నమోదు చేయించాలి..లి గ్రామ పరిధిలోని అసంఘటిత కార్మికులను నూరు శాతం నమోదు చేయించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మంచి సర్వీసులను అందించి మన్ననలను పొందాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఉత్తమ సర్వీసులను అందించాలి…లి గ్రామంలో రిస్క్ ప్రెగ్నెన్సీలు ఏమైనా ఉన్నాయా అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. తల్లులు, గర్భవతులు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భవతులకు నిరీ?త కాలంలో తగిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించాలన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడానికి చేస్తున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలి.. ఉపాధి హామీ కింద ఎక్కువ పనులు కల్పించడానికి అధికారులతో తరచూ సమావేశాలను నిర్వహించి సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని బ ృతిని పొందాలన్నారు. వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఇంటి వద్ద నుండే తడి, చెత్త పొడి చెత్త వేరు వేరుగా సేకరించి వర్మీ కంపోస్ట్ ను తయారు చేయాలని సూచించారు. రోడ్లపై, రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోతున్నదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, డిప్యూటీ తహసిల్దార్ ఇ.నాగార్జున, ఎంపీడీవో ఎన్. మురళీ గంగాధర్, ఇరిగేషన్ ఏఈ ఎన్.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ ఆరేటి వీరాస్వామి నాయుడు, ఎంపీపీ వాసు, గ్రామ కార్యదర్శి భవాని, వీఆర్వో, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# మార్చి 8 నుండి తుడా టవర్స్ కి వేలం నిర్వహిస్తున్నాం.

## నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేస్తున్నాం. తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** తిరుపతి నగరంలో తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తుడా టవర్స్ కి మార్చి 8 వ తేదీ నుండి వేలం నిర్వహిస్తున్నామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. తుడా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివ ృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ఫ్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వాణిజ్య సముదాయాలు, ఫ్లాట్స్ కు వేర్వేరుగా లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 2026 మార్చి లోపు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. మార్చి 8 వ తేదీ నుండి అన్ని అంతస్తుల విక్రయానికి వేలం నిర్వహించనున్నామని అన్నారు. విస్త ృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా బ్రోచర్ తయారు చేయించామని, దీన్ని మంత్రి నారాయణ సమక్షంలో ఆవిష్కరించామని అన్నారు. ఔత్సాహికుల కొరకు తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ వినియోగించామని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు తుడా వెబ్సైట్ నందు, కార్యాలయంలోని రిసెప్షన్ సెంటర్ నందు అందుబాటులో



ఉన్నాయని అన్నారు. మార్చి 8 వ తేదీ 2,3 అంతస్తులకు, 9వ తేదీ 4,5, అంతస్తులకు, 10 వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12 వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ క ృషా?రెడ్డి, ఈఈ రవీంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ





**శ్రీశైలం ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం వారు 22.02.2025) సాయంత్రం శ్రీ స్వామిఅమ్మ వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ జె. శ్యామలరావు దంపతులు ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. కాగా ఈ వస్త్ర సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు సంప్రదాయాన్ని అనుసరించి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి స్వాగతం పలికారు. ఆ తరువాత పట్టు వస్త్రాలకు పూజాదికాలు నిర్వహించబడ్డాయి. పూజాధికాల తరువాత టి.టి.డి కార్యనిర్వహణాధికారి, వైదిక సిబ్బంది తదితరులు, మేళ తాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి కార్యనిర్వహణాధికారివారు శ్రీ జె. శ్యామలరావు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మో త్స వాల సమయములో తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోం దన్నారు. ఈ పట్టువస్త్రాలను సమర్పించడం తన పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నాన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రా లను సమర్పించడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు ఈ సమర్పణ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం డిప్యూటి కార్యనిర్వహణాధికారి ఎం. లోకనాథం, వేదపండి తులు వెంకటేష్, లక్ష్మణ్ కుమార్ పలువురు టి.టి.డి. సిబ్బంది పాల్గొన్నారు.





## ఎన్ ఎల్ ఎన్ ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి ( ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాబ్ల ద్వారా పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కొరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా గారి వీడియో కానారేన్స్.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 22:** ఎఫ్ ఎల్ ఎన్ ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరాసి ( ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాబ్ల ద్వారా పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కొరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా గారి వీడియో కానారేన్స్. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపిక కాబడిన 6 జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ విజయ్ కుమారి తో కలిసి వీడియో కానారేన్స్ లో పాల్గొన్నారు రాష్ట్రంలో చేపటనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే %ఖీూచీ% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కంప్యూటర్ లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మరికొన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అమ్మవారికి పట్టు వస్త్రాలు.

మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి అలంకరించుటకు, పట్టు చీరలను భక్తితో అందజేశారు. శనివారం హైదరాబాద్కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు పట్టు చీరలను ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డికి పంపించారు. వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు, ప్రతి సంవత్సరం శ్రీ కామేశ్వరి అమ్మవారికి పట్టు చీరలను అలంకరించడానికి,పంపించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ప్రధాన అర్చకులు అర్జున శర్మ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ ,కాప్రా, పల్లె వెలుగు ఫిబ్రవరి 22** సంక్షేమం వారికి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా క ృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం శనివారం ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి పరిచయం చేశారు.ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ప్రజల సమస్యలపై ప్రతినిత్యం స్పందిస్తూ వాటి పరిష్కారానికి క ృషి చేసే జర్నలిజం గౌరవప్రదమైన వ ృత్తి అన్నారు.దీరకాలికంగా పరిష్కారానికి నోచుకోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని భరోసా ఇవ్వటం పట్ల కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్ ఎమ్మెల్యేకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి యాటరాజు,ప్రతినిధులు బెలిదే అశోక్,ఎంపల్లి పద్మా రెడ్డి, గుమ్మడి హరిప్రసాద్,శ్రీనివాసరావు,జి.రోజా రాణి, వెంకటాపురం రవి,డి.శ్రీనివాస రావు,గంగి క ృష?,వి.రామచంద్ర మూర్తి,ఎన్.నరేష్ నాయి,సురేష్ సాగర్,సింగం రాజు,శ్రీనివాస్ రెడ్డి,మోహన్ రెడ్డి,మమత తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా ఫిబ్రవరి పల్లె వెలుగు 22: నూతనంగా ఎన్నికైన** కాప్రా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు ఆత్మీయ సోదరుడు గారపాటి శ్రీనివాసరావు కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నగారి ఆత్మీయ అభినందన



**కాప్రా పల్లె వెలుగు ఫిబ్రవరి 22:** చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డికి... ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందన.



**కాప్రా పల్లె వెలుగు ఫిబ్రవరి 22: నూతనంగా ఎన్నికైన** కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన సలహాదారు ఆత్మీయ సోదరుడు బెలిదే అశోక్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆత్మీయ అభినందన.



**కాప్రా పల్లె వెలుగు ఫిబ్రవరి 22:** నూతనంగా ఎన్నికైన కాప్రా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు ఆత్మీయ సోదరుడు గుమ్మడి హరిప్రసాద్ కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నగారి ఆత్మీయ అభినందన.



## నంద్యాలకు బయలుదేరిన మహానందీశ్వరుడు

**మహానంది ఫిబ్రవరి 22 పల్లె వెలుగు –** మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గత కొన్ని దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న శ్రీ మహానందీశ్వర స్వామివారి వివాహానికి పెళ్లి పెద్దగా బ్రహ్మానందీశ్వరుని ఆహ్వానించుట కొరకు శనివారం సాయంత్రం నంద్యాలకు బయలుదేరారు.ముందుగా స్వామి అమ్మవార్లకు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. మహానందీశ్వరుడు తన వివాహానికి పెళ్లి పెద్దలుగా,బ్రహ్మానందీశ్వరుని స్వామితో,రేపు మహానందికి బయలుదేరుతారన్నారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసేంతవరకు,బ్రహ్మానందీశ్వర స్వామి వారు మహానందిలోనే ఉంటారన్నారు.బ్రహ్మోత్సవాల ముగింపు అనంతరం,స్వామివారి ఉత్సవమూర్తులు నంద్యాలకు చేరుకుంటారని తెలిపారు.



## నా స్థలాన్ని అమ్మటానికి కపిల్ కు అగ్రిమెంట్ చేశాను.... స్థల యజమాని ఎన్. గిరిధర్ రావు

### అసత్య ఆరోపణలతో తన తమ్ముడు ఎన్ జనార్ధన్ రావు పోలీసులను ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాడు...... తమ న్యాయవాద వృత్తికి కళంకం తెస్తూ అధికారులపై అసత్య ఆరోపణలతో కేసులు పెట్టడం ఎన్. జనార్ధన్ రావు కు పరిపాటిగా మారింది.....



**నేరేడ్ మెట్, పల్లె వెలుగు ఫిబ్రవరి 22:** నా తండ్రి నుంచి వచ్చిన ఆస్తిని ఇతరులకు విక్రయించడం జరిగిందని దీనిలో ఏ లాంటి రాజకీయ ప్రమేయం గాని, ఒత్తిడులు గాని లేవని డిఫెన్స్ కాలనీకి చెందిన నమ్మల గిరిధర్ రావు పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి ఐన ఎన్ సత్యనారాయణకు డిఫెన్స్ కాలనీలో ప్లాట్ నెంబర్ 456, 350 గజాల స్థలం ఉన్నది. 2015 సంవత్సరంలో నా తండ్రి సత్యనారాయణ అట్టి స్థలంలో 175 గజాలు నాకు గిఫ్ట్ గాను, తన సోదరుని కుమారుడు ఎన్ గుణవంతు రావు కు 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డీడ్ చేశారు. ఐతే తన సోదరుడు ఎన్.జనార్ధన్ రావు తన తండ్రిని మోసం చేసి తన తండ్రి పేరు పై ఉన్న కొన్ని ఆస్తులను అప్పటికే మోసం చేసి తీసుకోవడం జరిగింది. దీనితో మనస్థాపనికి గురి ఐన తన తండ్రి తన మనుమని పై చేసిన గిఫ్ట్ డిడ్ క్యాన్సల్ చేస్తూ 2019లో నా పేరు మీద 175 గజాల స్థలాన్ని గిఫ్ట్ డిడ్ చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా నా తమ్ముడు ఆ ఇంటిని ఎలాంటి లావాదేవులు జరగకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తనకు చెందిన 175 గజాల స్థలాన్ని నేరేడ్ మెట్ మధురానగర్కు చెందిన కపిల్ కు తన స్థలాన్ని అమ్మడానికి అగ్రిమెంట్ చేయడం జరిగింది. ఇటీవల కపిల్ అగ్రిమెంట్ చేసుకున్న స్థలాన్ని ఆధీనంలోకి తీసుకునేందుకు శుభ్రపరచుకునేందుకు అక్కడికి వచ్చారు. తన స్థలంపై ఎలాంటి అధికారం లేని తన తమ్ముడు వచ్చి తప్పుడు సమాచారంతో పోలీసులకు ఫిర్యాదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు. స్థలానికి సంబంధించిన పూర్తి పత్రాలు తనవైపు ఉన్నా, ఎలాంటి స్థల పత్రాలు లేని తన తమ్ముడికి పోలీసులు సహకరించడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సోదరుడు ఎన్ జనార్ధన్ రావు పై ఇటీవల తన తండ్రి ఎన్నో కేసులు పెట్టడం జరిగిందని ఆరోపించారు. పవిత్రమైన న్యాయవాద వృత్తికి కళంకం తెచ్చే రీతిలో తను వ్యవహరిస్తున్నాడని తెలిపారు. తాను ఇష్టపూర్వకంగా తన స్థలాన్ని కపిల్ గారికి విక్రయించడం జరిగిందని గిరిధర్ రావు పేర్కొన్నారు.

**తన సోదరి కోసం స్థలాన్ని కొన్నాను.... కపిల్**

తాను వ్యాపారం చేస్తూ తన కష్టాన్ని తాను నమ్ముకుంటూ ప్రజల పెన్నది, నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కోరే మహోన్నతమైన నేత డైనమిక్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తూ ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా ముందుకు సాగుతున్న తనపై కొంతమంది బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కపిల్ పేర్కొన్నాడు. ఇటీవల ఎన్ గిరిధర్ రావు వద్ద డిఫెన్స్ కాలనీలోతన చెల్లెలి కోసం 175 గజాల స్థలాన్ని కొనుగోలు చేసేందుకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు. అట్టి స్థలాన్ని శుభ్రం చేసుకునేందుకు వెళ్లిన సమయం లో గిరిధర్ రావు సోదరుడు ఎన్ జనార్ధన్ రావు వచ్చి అసత్య ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ సమయంలో అక్కడ నేను లేనప్పటికీ తనపై ఫిర్యాదు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఇతని పరివర్తన నచ్చక తన తండ్రి సత్యనారాయణ రావు ఆయనకు రాసిన గిఫ్ట్ డిడ్ ను కూడా క్యాన్సల్ చేసి పెద్ద కుమారుడు అయిన ఎన్.గిరిజన రావుకు 2019లో గిఫ్ట్ డీల్ చేయడం జరిగింది. అట్టి 350 గజాల స్థలంకు సంబంధించి ఎలాంటి ఆధారాలు అతని వద్ద లేకున్నా మహిళను అడ్డం పెట్టుకొని అటు పోలీసులను ఇటు తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కపిల్ పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

### ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి

### టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు పిట్టల మధుసూదన్



**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ,ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరువ చూపాలని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్ర రేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమౌతమవుతున్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మ ృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొన్ని సందరాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్రడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని, ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి

**ములుగు జిల్లా న్యూస్. పల్లె వెలుగు .ఫిబ్రవరి 22** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో యూనియన్ సభ్యత్వాలను శనివారం జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్ కుమార్ లు కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు కార్ర్యమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ఏ యూనియన్లు ఏనాడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి సభ్యునికి 5 లక్షల ప్రమాద భీమా ను రాష్ట్రం అంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చల్లగురుగుల రాజు మాట్లాడుతూ ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు ఉపయోగించుకోవాలని, ములుగు జిల్లాలోని జర్నలిస్టులందరూ సభ్యత్వం తీసుకొని దీనివల్ల వల్ల కలిగే ప్రయోజనాలను సభ్యులందరికీ వివరించారు. అదేవిధంగా విలేకరులందరం కలిసి ఐకమత్యంగా పోరాడాలనేదే మన యూనియన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జె యు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు పడమటింటి నగేష్, కోశాధికారి పొన్నాల స్వామి, ఉపాధ్యక్షులు ఏ నరేష్,హరినాదం, కునూరు మహేందర్ ,కిరణ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిప్పనపల్లి రాజు,కే రాజు, సభ్యులు కె అనిల్ కుమార్, ఎం సంపత్, కోటిలింగాచారి, సంపంగి సాంబరాజు, కె రవి, గంద్రత్ విజయాకర్, రమేష్ ,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## కనీస అవసరాలు తీర్చుకోవడానికి నీళ్లు లేక తల్లడిల్లుతున్న బస్తీ వాసులు...



**మల్కాజిగిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 22:** అందితే జుట్టు, అందకపోతే కాళ్లు, అనే సామెతకు మల్కాజిగిరి ప్రజా ప్రతినిధులు సరిగ్గా సరిపోతారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. వివరాల్లోకి వెళ్తే మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో నీళ్ల కోసం ప్రజలు పడుతున్న కష్టాలు అంతా అంతా కాదు, కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీల్లో ఉంటున్న తమకు ఇండ్లల్లో బోర్లు లేకపోవడం, ప్రభుత్వం అందిస్తున్న నీళ్ల పైన ఆధారపడిన తమకు ఇప్పుడు స్నానాలు చేయడానికి కూడా నీళ్లు సరిపోవడంలేదని, సదరు విషయాన్ని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న తమను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. ఓట్ల కోసం తమ వద్దకు ఇంటింటికి వచ్చి తమను గెలిపించాలని కోరిన కార్పొరేటర్, స్థానిక ఎమ్మెల్యే , ఇప్పుడు ఎక్కడికి పోయారు అని చెప్పి నిలదీస్తున్నారు. ఓట్లపుడే తాము గుర్తుకొస్తామా, తమకు కష్టాలు వస్తే ప్రజాప్రతినిధులు పట్టించుకోరా అని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ బస్తీ వాసులు ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఎండాకాలం మొదలవ్వకముందే ఫిబ్రవరి నెలలోనే ఈ పరిస్థితి ఉంటే, రాబోయే రోజుల్లో కాలక ృత్యాలు తీర్చుకోవడానికి నీళ్లు లేక టిష్యూ పేపర్లు వాడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారి అవసరాలు తీర్చని నాయకులకు భవిష్యత్తులో జరిగే ఎలక్షన్స్ లో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు, తమని నీటి సమస్య నుండి ఆదుకోకపోతే జిహెచ్ఎంసి కార్యాలయం ముందు, ప్రజా ప్రతినిధుల ఇంటి ముందు ధర్నా నిర్వహిస్తామని అధికారులను, ప్రజాప్రతినిధులను బస్తీ వాసులు హెచ్చరించారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్



**కేసముద్రం, ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమానికి జడ్జిలుగా మోడల్ స్కూల్ నుండి దుర్గాప్రసాద్, జడ్పీహెచ్ఎస్ ఆలేరు నుండి డాక్టర్ తండా హరీష్, ప్రాథమిక పాఠశాల కల్వల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డిలు వ్యవహరించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వ ృత్తి పవిత్రమైనది, ఉన్నతమైనదని కొనియాడారు. భావితరాలను తీర్చిదిద్ది ఆదర్శవంతమైన సమాజం నిర్మించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. కాగా దేశ భవిష్యత్తు తరగతి గది లోనే నిర్మించబడుతుందని డాక్టర్ కొఠారి చెప్పినట్లు, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర అమోఘమైనదన్నారు. ఉపాధ్యాయులు చెప్పినట్లు నడుచుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ స్వయం పరిపాలన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కడారి తేజస్విని, డీఈవోగా మూడు నరసింహ, ఎంఈఓగా వంశీలు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత.

### మిత్రుడి కుమారుడి స్కూల్ ఫీజు రూ.10వేలు చెల్లించిన చెల్లించిన బాల్యమిత్రులు

### రూ.6వేల ఫీజు రాయితీ ఇచ్చిన స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్

**కేసముద్రం, ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** చిన్ననాటి స్నేహితుడు గుండెపోటుతో అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి శనివారం రూ.10వేల తమ వంతు సహాయాన్ని బాల్యమిత్రులు అందించారు. కేసముద్రం మండలం ధన్నసరికి చెందిన గోపాల వెంకటరెడ్డి ఇటీవలే గుండెపోటుతో మ ృతి చెందాడు. కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో వెంకటరెడ్డికి చెందిన 1994-95 పదో తరగతి మిత్రులు కలిసి ఆయనకు సహాయం అందించేందుకు విరాళాలు సేకరించారు. కొద్ది నెలల క్రితం వెంకటరెడ్డి వైద్య చికిత్స కోసం రూ.41వేలు ఇచ్చారు. ఆ తర్వాత గుండెపోటుతో వెంకటరెడ్డి మ ృతి చెందాడు. వెంకటరెడ్డి కుమారుడు త్రివిక్ రెడ్డి కేసముద్రం విలేజ్ శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో ఐదో తరగతి చదువుతుండగా స్కూలు ఫీజు రూ.16వేలు చెల్లించాల్సి ఉంది. 1994-95 బ్యాచ్ వెంకటరెడ్డి మ ృతి చెందిన విషయాన్ని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ద ృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కరస్పాండెంట్ మానవతా ద ృక్పథంతో స్పందించి స్కూల్ ఫీజులో రూ.6వేలు మినహాయించారు. మిగిలిన రూ.10వేల ఫీజును 1994-95 బ్యాచ్ స్నేహితులు కరస్పాండెంట్ కు అందజేశారు. ఈ సందరరేగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ బాల్య మిత్రుడి కోసం పదో తరగతి మిత్రులందరూ చేయూతనివ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్నారు. ఈ కార్యక్రమంలో 1994-95 క్లాస్మేట్ వెలేర్ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న, కొండబోయిన శ్రీనివాస్, యాసారపు సతీష్, దేశబోయిన సుధాకర్ పాల్గొన్నారు.



## మృతుడు కొమురయ్య కుటుంబాన్నికి 5000 రూపాయల ఆర్థిక సాయం,

### భారాస పార్టీ,మేము అండగా ఉంటాం. మృతున్నీ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్.



**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 22 పల్లె వెలుగు** వెంకటా పూర్ మండలం. ఈ రోజున వెంకటా పూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన పార్టీ నాయకులు నేత రాజశేఖర్ తండ్రి నేత కొమురయ్య గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మ ృతి చెందగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు నల్ల గుంట గ్రామ నాయకుడు నేత రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించి కొమురయ్య చిత్రా పట్టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, అనంతరం జిల్లా అధ్యక్షులు అందించిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాన్నికి పోరిక గోవింద్ నాయక్, ఇతర నాయకులతో అందజేశారు.అలాగే రాజశేఖర్ కుటుంబానికి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్ తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి రమేష్,మండల రణధీర్ రెడ్డి,జనగాం రవీందర్,అంబటి నర్సయ్య,గంపా మధు,కుడుముల ప్రశాంత్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కవలల పుట్టినరోజు వేడుక 2016

**కేసముద్రం, ఫిబ్రవరి 22పల్లె వెలుగు :** ఇద్దరు పిల్లలు ఒకే రూపంలో ఉంటే చాలామంది ఆసక్తిగా చూస్తుంటారు. ఆ పిల్లల ప్రతి కదలిక, అల్లరి, నవ్వులు అన్ని అందరికి ఆనందమే. గూడూరు మండలం లోని గోవిందాపురం గ్రామంలోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ లో కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన సింగని ప్రభాకర్, మమత దంపతులకు 2016 సంవత్సరంలో ఫిబ్రవరి 22న ప్రపంచ కవలల దినోత్సవం రోజునే కూతురు కుమారుడు జన్మించారు. శనివారంతో 9వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేకల యాకయ్య కవలల దినోత్సవం రోజు జన్మించిన కవలల విద్యార్థులు సింగని కీర్తి చరణ్, కీర్తన జన్మదిన వేడుకలను పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కవలల పుట్టినరోజు సందరరేగా పాఠశాల ఆయాలకు విద్యార్థులు చీరలు బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేకల యాకయ్య, బుడిగబోయిన అశోక్, సింగని అశోక్, సింగని మహేష్, వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయ బ ృందం తదితరులు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన తెలుగుదేశం నాయకులు.

**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి 178 వర్ధంతి సందరరేగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎర్రగుంట్ల గ్రామ టిడిపి నాయకుడు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామ పెద్దలు ఎంపిటిసి కమతం జయరామిరెడ్డి, శీలం లక్ష్మీప్రసాద్, కమతం రాజశేఖర్ రెడ్డి, ఎస్ జాకీర్, శీలం రామ్మోహన్, జమాల్ బాషా, కిషోర్, ఏరువ నారాయణ, ఐటిడిపి సిరాజ్, ఎస్ అలీ, మరియు గ్రామ ప్రజలు భూమా అభిమానులు పెద్ద ఎత్తున ఘన నివాళులు అర్పించడం జరిగినది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com